**విలేఖరులు కావలెను**

ప్రతికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136


RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం





ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి


సంపుటి: 03 | సంచిక : 240 | ఆదివారం, మార్చి 30, 2025 | ఎడిటర్: వేణుగోపాల్ రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2




## ఆఫ్‌షోర్ మైనింగ్ అనుమతులు వద్దు

::: ప్రధాని మోడీకి రాహుల్ లేఖ



## రెండురోజుల్లో రైతు భరోసా నిధులు జమ

ఖమ్మంలో వ్యవసాయమంత్రి తుమ్మల వెల్లడి



## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు వెసులుబాటు

31న పనిచేయనున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

## టీడీపీని లేకుండా చేయాలనుకున్న వారు కాలగర్భంలో కలిసిపోయారు: చంద్రబాబు

- టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం
- మంగళగిరి ఎన్టీఆర్ భవన్ లో వేడుకలు
- హాజరైన పార్టీ అధినేత చంద్రబాబు
- పార్టీకి మనం అందరం వారసులం...
- నేను టీమ్ లీడర్ మాత్రమే అన్న చంద్రబాబు



## ప్రజా ప్రయోజనాల విషయంలో ఖర్చుకు వెనుకాడవద్దు: రేవంత్

- నగర ప్రజల అవసరాలకు అనుగుణంగా లింక్ రోడ్లను నిర్మించాలన్న సీఎం
- అనుసంధానం, ఆటంకాలు లేని రాకపోకలకు వీలుగా రోడ్లు నిర్మించాలన్న ముఖ్యమంత్రి
- అదనపు భూసేకరణ విషయంలో ఖర్చుకు వెనుకాడవద్దన్న ముఖ్యమంత్రి



### అవినీతి అక్రమాలు చేయడమేలా

## పరువు కాపాడమని పత్రికలు వెంట పడడం ఎందుకు!

- అక్రమాల అండకు అగ్రగణ్యుడు!
- ప్రభుత్వ ఆదాయాల గండికి ఘనుడు, కోడూరు ఎఫ్ఆర్ఓ!
- మరొక పత్రికలో అడవికి రాజుని నేనే! అంటూ గొప్పల రాపించుకోవడం మారేడు కాయకు మసిపూసినట్టుంది!







అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ మార్చి 29 జనసముద్రం న్యూస్

**అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో రైల్వే కోడూర్ ఎఫ్ ఆర్ వో**

**అవినీతి అక్రమాలు చేయడమేలా -**
**పరువు కాపాడమని పత్రికల వెంట పడడం మెందుకు...!!**

ప్రజాధనంతో ప్రతినెల ప్రభుత్వ జీతాల రూపంలో లక్షలు తీసుకుంటూ బాధ్యతయుతంగా పనిచేసి ప్రజాధనాన్ని ప్రజలకు సేవలు చేయాల్సిన అధికారులు.. అవినీతి అక్రమాలు చేయడమేలా, పరువు కాపాడమని పరుగులు తీయడమెందుకు... అడుచు తొక్కనేల కాళ్లు - కడగడమేల అన్న చందంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలో అటవీశాఖ అధికారి తీరు కనబడుతుంది.. ఈ అధికారి బాధ్యతలు చేపట్టి దాదాపు ఏడాది అయినట్లే తెలుస్తుంది. అయితే నాటి నుంచి నేటికీ ఆయన నిర్వహించే బాధ్యతలు, చేసే పనులు చూస్తే అనుక్షణం అవినీతి అక్రమాలే. ఈయన పట్ల ఆ శాఖకు చెందిన పై స్థాయి అధికారులు ప్రతిరోజు మందలించడమనేది జరుగుతున్నట్లే తెలుస్తుంది... అయితే ఈ అధికారి తీరు మాత్రం ఏమాత్రం మార్పు చందనట్లే తెలుస్తుంది, ఈయన అటవీశాఖ కల్పను, విలువైన వృక్ష సంపదను కాపాడాల్సి ఉంది. రైల్వేకోడూరు నియోజకవర్గంలో శేషాచలం ఫారెస్ట్ అత్యంత విలువైన ఎర్రచందనం సంపద కలిగిన ప్రదేశం. ఇది విలువైన కలపకు పేరుగాంచిన అడవుల్లో రాష్ట్రంలో శేహచలం ఫారెస్ట్ కూడా ఒకటని చెప్పవచ్చు. ఈ ప్రాంతం నుంచి ప్రతిరోజు ఏదో ఒక రకమైన


(మిగతా 2వ పేజీలో)








# అవినీతి అక్రమాలు చేయడమేలా పరువు కాపాడమని పత్రికలు వెంట పడడం ఎందుకు!

విలువైన వృక్ష సంపదను అవినీతి వ్యాపారులు తరలిస్తుండడం ఆనవాయితి. ఈ సంపద కోడూరు రేంజర్ అధికారి కనుసన్నాల్లో తరలిపోతుందన్న ఆరోపణలు కూడా మెండుగానే వి నబడుతున్నాయి. ఇలాంటి అవినీతి, అక్రమ కల్ప రవాణాకు, అవినీతి అక్రమాల వ్యాపా రులకు ఈయన అండ బాగానే ఉన్నట్లు తెలుస్తుంది. ఇటీవల ఈయన చేసే అవినీతి దందా లపై కొన్ని పత్రికల్లో ప్రచురించడం కూడా జరిగింది. ఈయన అవినీతి అక్రమాలు పత్రికల రూపంలో ప్రజల్లోకి వెళ్లడంతో ఈయనపై పై స్థాయి అధికారులు బాగానే చురకలు అంటించినట్టు తెలిసింది. దీన్ని జీర్ణించుకోలేక పత్రిక విలేకరులపై విరుచుకుపడి వారిని నానా దుర్భాషలాడమే కాకుండా వారిపై అక్రమంగా ఎస్సీ ఎస్టీ కేసులు బనాయిస్తానని కూడా బెదిరించిన దాఖలాలు కూడా ఎన్నో... కోట్ల విలువచేసే అక్రమ కల్ప సంపదను అధి కారి కనుసన్నల్లోనే అక్రమార్కులకు అండగా నిలిచి దోచిపెడుతున్న ఈ అధికారి అలాంటి అక్రమార్కులపై కేసులు పెట్టి అదుపులోకి తీసుకోవాల్సింది పోయి, ఈయన అవినీతి అక్రమాలను మార్చేందుకు పత్రికలు ప్రచురిత రూపంలో హెచ్చరిస్తే విరుచుకు పడడం ఈ అధికారికి ఇలా బెదిరించుకుని, లొంగపరుచుకునే ప్రయత్నం వెన్నతో పెట్టిన విద్య అని ఆయన శాఖలో పనిచేసే అధికారులే చెప్పుకోవడం విశేషం...!! ఈయన చురకలపై ఇటీవల ప్రచురితమైన "విలేకరులు బెగ్గర్లు అన్న వార్తకు స్పందించి" గత గురువారం పాత్రికేయులను కాళ్ళ వేళ్ళ బంగపడి, బ్రతిమిలాడి, మైకం మత్తులో మాట్లాడానని పాత్రికేయులను ప్రాధేయ పడడమే కాకుండా అటవీ శాఖలో పనిచేసే ఆయన పై స్థాయి అధికారుల అవినీతి బాగోతాలను, ఈయన దోచిపెడుతున్న అక్రమ సంపదను కూడా పూస గుచ్చినట్టు వివరించడం జరిగింది... సాధారణంగా దెబ్బ తగిలిన చోట గాయం మానేందుకు గుండు మీద మందు రాయడం చూసామే గాని - ఒళ్లంతా మందు పూసుకునే పుండు మాన్పుకునే అధికారి ఈ అటవీశాఖ అధికారినని చెప్పవచ్చు...?? ప్రాధేయపడి ఆయన అవినీతి అక్రమాలను బయటపెట్టిన పత్రికల్లోనే మర్సిటీ దినం ప్రాధేయపడి రాయించుకోవడమే కాకుండా ఇంకో పత్రికల్లోనే పెట్టు పత్రికల్లో ఆయన అవినీతిని అనగదొక్కి ఆయన చేయని గొప్పలను చేసినట్టు వివరించుకుని అక్రమ సంపాదన వారికింత ఇచ్చి శనివారం ఓ పత్రికలో ప్రచురింప చేసుకోవడం... "మారేడు కాయకు మసిపూసినట్టే ఉంది"... ఈ అధికారి రైల్వే కోడూరు లో ఎఫ్ ఆర్ ఓ గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఆయన గొప్పలు చెప్పుకోవాలంటే అక్రమ కలప తరలింపు, ఆయన చేసిన అక్రమ దందాలే అధిక శాతంలో ఉన్నాయే తప్ప అక్రమార్కులను శిక్షించి, ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టకుండా కాపాడిన దాఖలాలు ఈయన చరిత్రలో దివిటీలు పట్టి వెతికినా కనిపించవని చెప్పవచ్చు. అని చెప్పుకు వస్తున్న మేధావులు ప్రజలు విద్యావంతులు రైల్వే కోడూరు పట్టణంలో గుసగుసలు పడుతూ చెప్పుకుంటున్నారని వినికిడి...

# టీడీపీని లేకుండా చేయాలనుకున్న వారు కాలగర్భంలో కలిసిపోయారు: చంద్రబాబు



నేడు (మార్చి 29) తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జాతీయ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు టీడీపీ శ్రేణులకు ప్రత్యేక సందేశం వెలువరించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో జరిగిన వేడుకలకు చంద్రబాబు హాజరయ్యారు. చంద్రబాబు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర హోంమంత్రి అనిత, ఇతర నేతలు పార్టీ జెండాను ఎగురవేసి, ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగిస్తూ... ఒక మహనీయుడి విజన్ కు ప్రతిరూపమే తెలుగుదేశం పార్టీ అని అభివర్ణించారు. ఒక ఆదర్శం కోసం పుట్టిన పార్టీ టీడీపీ... పార్టీ పెట్టిన 9 నెలలకే అధికారం దక్కించుకున్న ఏకైక పార్టీ టీడీపీ అని పేర్కొన్నారు. అనేక విప్లవాత్మక పథకాలతో పేదల సంక్షేమానికి నాంది పలికిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. అటువంటి చారిత్రాత్మక పార్టీకి మనందరం వారసులం... నేను టీమ్ లీడర్ ను మాత్రమే అని చంద్రబాబు స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీని లేకుండా చేయాలని చాలామంది చాలా ప్రయత్నాలు చేశారని, అలాంటి వాళ్లందరూ కాలగర్భంలో కలిసిపోయారని వ్యాఖ్యానించారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా... టీడీపీని ఏమీ చేయలేకపోయారని, పార్టీ పెట్టిన ముహూర్త బలం అటువంటిది అని అన్నారు. చరిత్రలో టీడీపీ నాటి స్వర్ణయుగం అనే రోజులు శాశ్వతంగా వస్తాయని పేర్కొన్నారు. అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ పార్టీనే ప్రాణంగా బతికే పసుపు సైన్యానికి మనస్ఫూర్తిగా పాదాభివందనం చేస్తున్నానని చంద్రబాబు ఉద్వేగభరితంగా ప్రసంగించారు. "2024 ఎన్నికలు ఒక చరిత్రను సృష్టించాయి. విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని నిలబెట్టాలన్న ఆలోచనతో కూటమిగా ఏర్పడ్డాం. ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి అఖండ విజయాన్ని సాధించాం. 93 శాతం స్ట్రయిక్ రేట్ తో అద్భుత విజయం నమోదు చేశాం. ఎన్నో ఆటుపోట్లు, సవాళ్లు ఎదురైనా కార్యకర్తలు ధైర్యాన్ని వీడలేదు. నేతలను, పార్టీని ఆర్థికంగా దెబ్బతీసి కుంగదీయాలని ఎన్నో కుట్రలు పన్నారు. ఆస్తులు విధ్వంసం చేసినా ఎవరికీ భయపడలేదు. ప్రతి కార్యకర్త త్యాగాన్ని గుర్తుంచుకుంటాం. కార్యకర్తలు హుషారుగా ఉంటే తెలుగుదేశం పార్టీకి ఓటమి అనేదే ఉండదు" అని చంద్రబాబు పేర్కొన్నారు.

## బీసీ రిజర్వేషన్‌పై బీజేపీ చిత్తశుద్ధిని చాటుకోవాలి

### నాడు బీసీలకు బీఆర్ఎస్ పెద్దపీట.. పలు ఉన్నత స్థానాలు

### మోసం చేస్తే గుణపాఠం తప్పదు : కవిత

హైదరాబాద్, మార్చి29 : బీసీల రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ పార్టీ చిత్తశుద్ధిని చాటుకోవాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కామారెడ్డిలో శనివారం బీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర చట్టసభలు ఆమోదించిన బీసీ బిల్లుల స్థితిపై ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరారు. ఈ బిల్లులను కేంద్రం ఆమోదించడంపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సమాధానం చెప్పాలని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా 52 శాతం అని తేలిందని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. కాంగ్రెస్ చేసిన కుల సర్వే ద్వారా బీసీల జనాభా తగ్గించి.. ఓసీల జనాభాను పెంచారని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. గ్రామాల వారీగా కులాల వారీగా ప్రభుత్వం జనాభా లెక్కలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. ఎంబీసీ కులాలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని అన్నారు. ఇంత వరకు ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఎందుకు ఏర్పాటు చేయలేదని నిలదీశారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో కేవలం రాజకీయ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని తెలిపారు. కానీ తమ పోరాటం వల్ల విద్యా, ఉద్యోగ రంగాల్లో కూడా ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ చట్టాలు చేసిందని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పార్టీ హయాంలో బీసీలకు లక్షా 55 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. కులవృత్తులను బలోపేతం చేస్తుంటే కొంత మంది ఎగతాళి చేశారని అన్నారు. కానీ గత 15 నెలలుగా కులవృత్తులు ఏ విధంగా కుదేలయ్యాయో చూస్తున్నామని చెప్పారు. బీసీ నాయకత్వం బలపడడానికి ఐదుగురిని రాజ్యసభకు, 8 మందికి ఎమ్మెల్సీ,58 మందికి కార్పొరేషన్ చైర్మన్ల పదవిని ఇచ్చామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీ బీసీలకు పెద్దపీట వేసిందని ఉద్ఘాటించారు. ఉస్మానియా యూనివర్సిటీ వీసీ పదవి ఎప్పుడూ బీసీలకు దక్కలేదని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. మొట్టమొదటి సారిగా రవీందర్ యాదవ్‌ను కేసీఆర్ వీసీగా నియమించారని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. అడ్వొకేట్ జనరల్‌గా బీసీ బిడ్డ అయిన ప్రసాద్‌ను నియమించిన ఘనత కేసీఆర్‌దని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం డబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చిందని.. దాంతో తెలంగాణలో రిజర్వేషన్లు 54 శాతం అమలవుతున్నాయని అన్నారు.

## ప్రజా ప్రయోజనాల విషయంలో ఖర్చుకు వెనుకాడవద్దు: రేవంత్

ప్రజా ప్రయోజనాల విషయంలో వ్యయానికి వెనుకాడవద్దని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చేపడుతున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగర ప్రజల అవసరాలకు అనుగుణంగా లింక్ రోడ్లను నిర్మించాలని సూచించారు. హైదరాబాద్ మున్సిపల్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) పరిధిలోని 49 రోడ్ల నిర్మాణం, విస్తరణపై ఆయన పలు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల అనుసంధానం, ఆటంకాలు లేని రాకపోకలకు వీలుగా రహదారులు నిర్మించాలని అధికారులను ఆదేశించారు. అదనపు భూసేకరణ విషయంలో వ్యయానికి వెనుకాడవద్దని, ప్రజాప్రయోజనాలనే దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు.

## రెండురోజుల్లో రైతు భరోసా నిధులు జమ

### : ఖమ్మంలో వ్యవసాయమంత్రి తుమ్మల వెల్లడి

ఖమ్మం,మార్చి29 : మరో రెండు రోజుల్లో రైతు భరోసా నిధులు 90 శాతం మంది రైతుల ఖాతాల్లో జమ అవుతాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పారు. శనివారం మంత్రి ఖమ్మంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల వ్యవసాయ భూములు పరిశీలించడం జరుగుతుందని, అవి మినహా మిగతా వ్యవసాయ భూములకు రైతుబంధు నిధులు మరో రెండు రోజుల్లో జమ అవుతాయని చెప్పారు. ఉగాది రోజున ఖమ్మం జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు- మంత్రి చెప్పారు. కొత్తగూడెం పట్టణంలో ఎయిర్ పోర్టు నిర్మించాలని కేంద్రమంత్రిని కలిసి కోరటం జరిగిందని, ఈ ప్రాంతంలో ఎయిర్ పోర్టు ఏర్పాటు- చేస్తే దక్షిణ అయోధ్య గా భాసిల్లుతున్న భద్రాచలం దివ్య క్షేత్రం మరింత ప్రాచుర్యం పెరుగుతుందన్నారు. ఖమ్మం, వరంగల్, హైదరాబాద్, ఆదిలాబాద్ మీదుగా జాతీయ రహదారుల నిర్మాణం వేగంగా జరుగుతోందన్నారు. యాదాద్రి భద్రాద్రి జాతీయ రహదారి వల్ల గోదావరి పరివాహక ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు.




## తండ్రి జ్ఞాపకార్థం ప్రీమియర్ క్రికెట్ లీగ్ పోటీలు

### ఉగాది సందర్భంగా వెంగళాయపల్లి ప్రీమియర్ క్రికెట్ లీగ్ సీజన్-2 ప్రారంభం

### టోర్నమెంట్ ప్రారంభించిన వనపర్తి గ్రంధాల సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్

పానగల్, మార్చి 29 : ఈరోజు పానుగల్ మండలం వెంగళాయపల్లి గ్రామంలో కీ!!శే!! బంగ్లా రాములు గారి జ్ఞాపకార్థం వారి కుమారులు, సుజీవన్, మురళి, ఆధ్వర్యంలో ఉగాది పండుగ సందర్భంగా ప్రీమియర్ క్రికెట్ లీగ్ సీజన్-2 టోర్నమెంటును పానుగల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వనపర్తి గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్ ప్రారంభించారు. అనంతరం కేతేపల్లి రవి ప్రారంభ ఉపన్యాసం, బ్యాటింగ్ చేసి ఆటగాళ్లకు ఉత్సహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు వెంకటేష్ నాయుడు , మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి , క్లాస్ 1 కాంట్రాక్ట్ తిరుపతయ్య సాగర్ , పుల్లారావు, రాముయాదవ్, జయరాం సాగర్, నరేంద్ర గౌడ్, రాంచందర్ , గ్రామ కాంగ్రెస్ పార్టీ నేతలు ఆంజనేయులు, సుజీవన్, కరాటే గోపాల్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు వెసలుబాటు

### 31న పనిచేయనున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

హైదరాబాద్,మార్చి29 : తెలంగాణలో మార్చి 31న రంజాన్ సెలవుగా ప్రకటించినప్పటికీ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేస్తాయని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఎల్ఆర్ఎస్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులోనే నేరుగా క్రమబద్ధీకరణ ఫీజును చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించింది. మార్చి 31లోగా ఫీజు చెల్లించిన వారికి ఈ రాయితీ వర్తిస్తుందని వెల్లడించింది.ఈ మేరకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. లే అవుట్ల క్రమబద్ధీకరణ పథకం ఎల్ఆర్ఎస్ అమల్లో భాగంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత నాలుగేళ్లుగా పెండింగులో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే వీలు కల్పించింది. ఎల్ఆర్ఎస్ ఫీజులోనూ 25శాతం రాయితీ ఇవ్వనుంది. ఈ నెల30, 31 ఉగాది, రంజాన్ సెలవు దినాలు కావడంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేసేందుకు అవకాశం లేకుండా పోయింది. దీంతో ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపునకు 31న కూడా అవకాశం కల్పించాలని ప్రజల నుంచి విజ్ఞప్తులు రావడంతో ప్రభుత్వం స్పందించింది. 31న బ్యాంకులు కూడా పనిచేయనున్న నేపథ్యంలో ఆ రోజు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేస్తాయని ప్రభుత్వం వెల్లడించింది. ఎల్ఆర్ఎస్ కోసం 25,67,107 మంది దరఖాస్తు చేసుకోగా.. మార్చి 28 వరకు 3,25,538 మంది ఫీజు చెల్లించినట్లు పురపాలక పేర్కొంది. ఈ క్రమంలోనే తాజాగా మరో 20,00,493 మందికి ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించాలని పురపాలక శాఖ లేఖలు రాసింది. దీంతో 31న రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేస్తాయని ప్రభుత్వం పేర్కొంది.

## ఆఫ్‌షోర్ మైనింగ్ అనుమతులు వద్దు

### ::: ప్రధాని మోడీకి రాహుల్ లేఖ

న్యూఢిల్లీ,మార్చి29 : ఆఫ్‌షోర్ మైనింగ్ అనుమతిపై లోక సభా ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ లీడర్ రాహుల్‌గాంధీ ప్రధాని మోదీకి లేఖ రాశారు. కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ దీవుల తీరం వెంబడి ఆఫ్‌షోర్ మైనింగ్‌కు అనుమతి ఇవ్వాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు- లేఖలో పేర్కొన్నారు. కేంద్రం నిర్ణయంతో లక్షలాది మంది మత్స్యకారుల జీవనోపాధి, జీవన విధానంపై ప్రభావం చూపుతుందని రాహుల్ అన్నారు. పర్యావరణ ప్రభావాన్ని అంచనా వేయకుండా ఆఫ్‌షోర్ మైనింగ్‌కు టెండర్లు వేసిన తీరుపై తీర ప్రాంతాల్లోని మత్స్యకారులు తీవ్ర నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం మత్స్యకారుల ఉపాధిని దెబ్బకొట్టడమే అన్నారు. ఆఫ్ షోర్ మైనింగ్ వల్ల సముద్ర జీవులకు ముప్పు వాటిల్లుతుందున్నారు. పగడపు దిబ్బలకు తీవ్రనష్టం, చేపల నిల్వ కూడా తగ్గుదల వంటి ప్రతికూల ప్రభావాలు ఎదుర్కొవాల్సిఉంటు-ందని అధ్యయనాలు చెబుతున్నాయన్నారు రాహుల్. ఈ క్రమంలో 13 ఆఫ్ షోర్ బ్లాకులకు లైసెన్స్ మంజూరుకు గనుల శాఖ టెండర్లు పిలవడం ఏకపక్ష చర్య అని రాహుల్ అన్నారు. దీనిపై మత్స్యకారులనుంచి ఆందోళనలు, నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. 13 బ్లాక్‌లలో కొల్లాం తీరంలో మైనింగ్ నిర్మాణ ఇసుక కోసం మూడు బ్లాక్‌లు చేపల పెంపకం, ఆవాసాలు ఉన్నాయి. గ్రేట్ నికోబార్ దీవుల తీరంలో పాలీమెటాలిక్ నోడ్యూల్స్ కోసం మూడు బ్లాక్‌లు సముద్ర జీవవైవిధ్య హాట్‌స్పాట్ లుగా ఉన్నాయి. ఆ ప్రాంత ప్రజలతో ఎలాంటి సంప్రదింపులు లేకుండానే తీరప్రాంత సమాజంపై దీర్ఘకాలిక సామాజిక ,ఆర్థిక ప్రభావాన్ని అంచనా వేయకుండానే -టె-ండర్లు పిలిచారు. దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు లోక్ సభా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ.







## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కి మంత్రివర్గంలో చోటు కల్పించాలి

### - కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ



వెల్దండ,మార్చ్,30(జనసముద్రం న్యూస్) కల్వకుర్తి ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణరెడ్డి కి త్వరలో జరిగే రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో మంత్రిగా అవకాశం కల్పిం చాలని కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ రాష్ట్ర ముఖ్య మంత్రి కి జాతీయ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి శనివారం ఒక ప్రకట నలో విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కేశమల్ల కృష్ణ మాట్లాడారు...ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి 2 సార్లు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీగా ఎన్నికై జిల్లా అభివృద్ధికి కృషి చేశారని అన్నారు.జిల్లాపై పూర్తిస్థాయిలో ఎమ్మె ల్యే కసిరెడ్డికి అవగాహన ఉందని,ఉన్నత చదు వులు చదువు కొని రాజకీయాల్లోకి వచ్చి అభి వృద్దే తన ఏజెండాగా కసిరెడ్డి నారాయణ రెడ్డి ముందుకు సాగుతున్నారని అన్నారు.కల్వకుర్తి ఎమ్మెల్యేగా గెలిచిన కొద్ది కాలంలోనే కోట్ల రూపా యల నిధులతో నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని అన్నారు.కసి రెడ్డి నారాయణ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే అన్ని వర్గాలకు చేయూ తనిస్తూ ముందుకు సాగు తారని అన్నారు.



## చింతగూడ శ్రీ లక్ష్మీదేవి ఆలయ ఉండి లెక్కింపు

జనసముద్రం న్యూస్ టుడే జన్నారం మండలం

మార్చి 29 శనివారం రోజున మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని చింతగూడ గ్రామంలో నీ గల శ్రీ లక్ష్మీదేవి ఆలయ ఉండి ఈరోజు ఈవో ముక్త రవి దేవాదాయ శాఖ ఆదిలాబాద్ ఇన్స్పెక్టర్ రంగు రవి కిషన్ గౌడ్ ఆధ్వర్యంలో లక్ష్మీదేవి ఆలయ ఉండి లెక్కించడం జరిగింది పైసల రూపంలో వచ్చిన మొత్తం రూపాయలు నాలుగు లక్షల పదివేల ఎనిమిది వందల అరవై ఎనిమిది రూపాయలు వచ్చాయి అంతేకాకుండా బంగారం 26 గ్రాములు వెండి పావుకిలో వచ్చాయని దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఆదిలాబాద్ రంగు రవి కిషన్ గౌడ్ తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో దేవాదాయ సిబ్బంది నాగరాజు భాను పరమేశ్వర్ వెంకటేష్ రమణ లక్ష్మీదేవి ఆలయ పూజారి శరత్ నాగన్న సిబ్బంది సందరాజు ఇందయ్య మరియు గ్రామ పెద్దలు సిపతి సత్తయ్య పటేల్ వినయ్ కుమార్ అరె యుగంధర్ బీర్పూర్ మల్లేష్ లాకవత్ నందు నాయక్ మైదం మల్లేష్ కండ్లే శ్రవణ్ కుమార్ బోడయ్య మరియు చింతగూడ గ్రామ పెద్దలు పాల్గొన్నారు



## దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేష్ కు ఆహ్వానం

### -ఆహ్వాన పత్రికను అందజేసిన విగ్రహ కమిటీ సభ్యులు

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చ్.29) జనసముద్రం న్యూస్ బీబీనగర్:-తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 98 వ జయంతి సందర్భంగా ఏప్రిల్ 3వ తేదీన బీబీనగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రావాలని కోరుతూ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేష్ కురుమని శనివారం విగ్రహ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య విగ్రహ కమిటీ చైర్మన్ సోము రమేష్ కురుమ,ముఖ్య సలహాదారులు జాన సత్యనారాయణ కురుమ,ప్రధాన కార్యదర్శి గూదే శ్రీశైలం కురుమ,మండల కురుమ సంఘం అధ్యక్షుడు సోమ ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజానేత అమరజీవి స్వర్గీయ ఎన్టీఆర్ కు ఘన నివాళి.

జనసముద్రం మార్చి 29 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పూర్వ ముఖ్యమంత్రి పేద ప్రజల పెన్నిధి, ఆడపడుచులకు ఆత్మబంధువు, బడుగు బలహీన వర్గాల నిజమైన నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సంక్షేమ పథకాల సృష్టికర్త స్వర్గీయ ఎన్టీ రామారావు గారు తెలుగుదేశం పార్టీని స్థాపించి విజయ డంకా మ్రోగించి 43 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ మహనీయుని కి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించడం జరిగింది. భద్రాద్రి దివ్య క్షేత్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో, ఎన్టీఆర్ అభిమాన సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శ్రీ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, తెలుగు ప్రజలకు ఆ మహానేత చేసిన సేవలను కొనియాడుతూ ఘనంగా నివాళులు అర్పించారు. తనను ఆదరించి అక్కున చేర్చుకున్న ప్రజల సంక్షేమం కోసమే పార్టీని స్థాపించి అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా మిగిలిపోయారని, ఆ మహానేత ఆశయాలను నేటి ప్రభుత్వాలు కొనసాగించాలని, అభిమాన సంఘ నాయకులు రవికుమార్, రామాచార్యులు తెలిపారు.

## గ్రామం కోసం గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతున్న వెంకటయ్య గౌడ్

వెల్దండ,మార్చ్,30(జనసముద్రం న్యూస్) అతను రాజకీయ నాయకుడు కాదు.అణగారిన వర్గం నుండి వచ్చిన సాధారణ వ్యక్తి.రాజకీయాలకు అతీతంగా ప్రజల కోసం,గ్రామం కోసం- గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతున్నాడు.అతనే కల్వకుర్తి నియోజకవర్గ మాడ్గుల మండలం కలకొండ గ్రామానికి చెందిన వెంకటయ్య గౌడ్.ఆయన ప్రధానంగా మన ఊరు- మన అభివృద్ధి అనే నినాదంతో ముందుకు సాగుతున్నాడు.ఇంకా వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం డబ్బుకు వెనకాడకుండా తన సొంత నిధులతో గ్రామ అభివృద్ధిని చేస్తున్నాడు.తనను చూసి తనతోపాటు గ్రామ నాయకులు, పెద్దలు,యువకులు ముందుకు వచ్చి గ్రామ అభివృద్ధి కోసం పాటుపడదామన్నారు. మహాత్మా గాంధీ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని ఆనాడు చెప్పారన్నారు.తన కూతురు జనని జ్ఞాపకారంగా జనని ఫౌండేషన్ ద్వారా గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల్లో నిరుపయోగంగా ఉన్నటువంటి మూత్రశాలలను గత పాలకులు మూత్రశాలలను నిర్మించమని పాఠశాల యాజమాన్యం కోరగా వారు స్పందించకపోవడంతో తనవంతుగా నాలుగు మూత్రశాలలను నిర్మించాను. అలాగే పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్యాడ్ లు,పెన్నులు అందించడం జరిగింది.అదేవిధంగా జనని స్మార్థకార్థముగా క్రికెట్ టోర్న



మెంట్ ను నిర్వహించాము.టోర్నమెంటులో గెలుపొందిన మొదటి జట్టుకు ప్రథమ బహుమతిగా రూ. 21,000/- ,ద్వితీయ బహుమతిగారూ. 16,000/- అందించడం జరిగింది.తమ గ్రామంలో గత 15 సంవత్సరాలుగా గొడవలకు అశాంతికి నిలయముగా ఉండేది. శాంతి భద్రతలను పరిరక్షించేందుకు మాడుగుల పోలీసు వారు తనను సంప్రదించగా తనవంతుగా కలకొండ గ్రామంలో 24 సీసీ కెమెరాలను శాంతి భద్రతల కోసం ఏర్పాటు చేయడం జరిగింది.ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నటువంటి కలకొండ - శనగలగుట్ట 3 కిలోమీటర్లు ఉన్నటువంటి ఈ రోడ్డును మట్టి పోసి చెదును చేయడం జరిగింది.కలకొండ - మాడుగుల రోడ్డు 7 కిలోమీటర్ల వరకు రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్లను తన సొంత నిధులతో తొలగించాను.గ్రామాల్లో గ్రామాల పేర్లతో ఉండేటటువంటి గ్రామాల పేర్లతో సూచిక బోర్డులను ఏర్పాటు చేయడం జరిగింది.గ్రామంలో మరణించిన లేదా ప్రమాదం సంభవించి ఆర్థిక ఇబ్బందులతో ఉన్న కుటుంబాలకు నేనున్నానంటూ తనవంతుగా ప్రతి కుటుంబానికి ఇప్పటికి వరకు రూ.5,000/- చొప్పున దాదాపు 30 కుటుంబాలకు ఆర్థిక సాయం అందచేస్తున్నాను. నిరంతరం గ్రామం కోసం,గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతున్నానని అందుకు గాను తనకు రూ.2,40,000 /- లతో జనని ఫౌండేషన్ పేరుతో తను పుట్టిన గడ్డకు,గ్రామం మీద ఉన్న ప్రేమతో ఏదో ఒకటి చేయాలని గ్రామ అభివృద్ధి చేయాలని దృఢ నిశ్చయంతో ముందుకు వెళ్తున్నాను. రాబోయే కాలంలో గ్రామ ప్రజలు తనను దీవించాలని, మరింత గ్రామాభివృద్ధికి తనతోపాటు అండగా ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.500 కోట్లు కేటాయించాలి

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.10 లక్షలు రూపాయలు ఇవ్వాలి**

**మండల వ్యాప్తంగా ప్రజా సమస్యలు పరిష్కరించాలి**

**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్**

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చ్.29)

జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణానికి 500 కోట్ల రూపాయలు కేటాయించి తక్షణమే పూర్తి చేసి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సాగునీరు అందించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఒక్కొక్కరికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని,మండల వ్యాప్తంగా లింక్ రోడ్లు, కాల్వపై బ్రిడ్జిల నిర్మాణం,ఎండిపోయిన పంట పొలాలకు 30 వేల రూపాయల నష్ట పరిహారం రైతులకు ఇవ్వాలని కోరారు.శనివారం సిపిఎం భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం భువనగిరి మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం డిప్యూటి తహశీల్దార్ కే. కళ్యాణ్ కి ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలకు సంబంధించిన మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో నేటికీ ఇండ్లు,ఇండ్లా స్థలాలు లేక ఇబ్బంది పడుతున్నారని ఆయా గ్రామా ల్లో ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్ల కింద నిర్మాణానికి 10 లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు.మండలంలోని




ఆయా గ్రామాల్లో లింకు రోడ్ల సమస్య ఉన్నదని వాటిని పరిష్కరించాలని కోరారు.అనాజిపురం రాయపహాడు మధ్యన,బస్వాపురంలోఉసిల్లవాగు మధ్యన,ముత్తిరెడ్డిగూడెంలో బసవపురం కాల్వపైన బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని కోరారు.ప్రభుత్వ ఐటిఐ దగ్గర కృష్ణాపురం పెంచికల పహాడ్ ఇతర గ్రామాలకు పోవడానికి జాతీయ రహదారిపై అండర్ పాస్ నిర్మాణం చేయాలని సూచించారు.బస్వాపురం ప్రాజెక్టులో ముంపుకు గురవుతున్న నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చి ప్రాజెక్టును పూర్తి చేసి భువనగిరి చెరువు ద్వారా అన్ని గ్రామాలకు సాగునీరు అందించాలని,ఆ నీటి ద్వారా అనాజిపురం చెరువును నింపాలని డిమాండ్ చేశారు.ఇంకా పెండింగ్ లో ఉన్న రుణమాఫీని,రైతు భరోసాను రైతులకు ఇవ్వాలని కోరారు. గ్రామాల్లో పేరుక పోయిన సమస్యలన్నింటినీ పరిష్కరించాలని నర్సింహ



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ,మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం,కొండ అశోక్,కొండమడుగు నాగమణి,మండల కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య,అబ్దుల్లాపురం వెంకటేష్,మోటే ఎల్లయ్య,కొండపురం యాదగిరి,మద్యపురం బాల్ నరసింహ్మ,శాఖ కార్యదర్శులు బోడ ఆంజనేయులు, నేదునూరి వెంకటేశం,కూకుట్ల కృష్ణ,మండల నాయకులు దయ్యాల మల్లేశం,నరాల చంద్రయ్య,గుండెబోయిన దానయ్య ,బండి శ్రీను,తోటకూరి నాగరాజు,ఐలయ్య,మల్లేష్,తెల్జూరి మాణిక్యం,గంగాధరి భాను,ఆయా గ్రామాలకు సంబంధించిన ప్రజలు ఎర్రబోన నర్సింహ,మేకల భాను,చిన్నం కృష్ణంరాజు, సబిత, బాసాని యాదయ్య,సిలువేరు సత్తయ్య,బోనగిరి రాములు, పల్లెర్ల స్వామి,నర్సింహ,పద్మ,చంద్రమ్మ,జంగంపల్లి రాజు, ఎలిమినేటి ఐలయ్య,నారికాడపు రమేష్ పాల్గొన్నారు.

## భువనగిరి మున్సిపాలిటీలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా

**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ**

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చ్.29) జనసముద్రం న్యూస్ భువనగిరి మున్సిపాలిటీలోని వార్డులలో సిపిఎం పోరుబాట లో భాగంగా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పర్యటనలు చేసి సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారానికై మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా చేసి కమిషనర్ జి.రామలింగం కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ పట్టణంలో అనేక సమస్యలు ఉన్నాయని సమస్యలు పరిష్కారానికి సిపిఎం పోరుబాట కార్యక్రమం చేపట్టడం జరిగిందని వార్డులలో రోడ్లు, మోరీలు, వీధిలైట్లు సమస్యలు పేర్కొన్నాయని ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని హుస్నేనాబాద్ ఇందిరమ్మ కాలనీలో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేసి సుమారు నాలుగు సంవత్సరములు అవుతున్న అది నిరుపయోగంగా ఉన్నదని దానిలో నీరు నింపి నల్లాల ద్వారా కాలనీ ప్రజలకు సరఫరా చేయాలని అన్నారు.అర్బన్ కాలనీలో అండర్ డ్రైనేజీలు పూర్తి చేయాలి మౌలిక సదుపాయాలు కల్పించాలని,రోడ్డు



వేయాలని పాత వివేరా హోటల్ వెనక భాగంలో ఉన్న కాలనీలో పై భాగమునకు నీటి కోసం మ్యానువల్స్ ఫిట్టింగ్ ఏర్పాటు చేయాలని సింగన్నగూడెం, ఎల్బీనగర్లో, రాంనగర్, తారకరామా నగర్ లో అండర్ డ్రైనేజీ, రోడ్లను వేయాలని అన్నారు.అలాగే పట్టణంలో హైదరాబాద్ చౌరస్తా దగ్గర ప్రజల సౌకర్యార్థం నిర్మించినటువంటి ఇంటిగ్రేట్ మార్కెట్ భవనం పనులు పూర్తి అయిన ఇంకా ప్రారంభించలేదు కనుక వెంటనే ప్రారంభించాలని అంబేద్కర్ భవనాన్ని కూడా ప్రారంభించాలని సింగన్నగూడెం దగ్గర శాంక్షన్ అయినటువంటి అండర్ పాస్ బ్రిడ్జిని వెంటనే పనులు ప్రారంభించాలని



అన్నారు.ఇంటి టాక్సీలు,నల్ల బిల్లులు అపరాధ వడ్డీ రుసుములను మాఫీ చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందని ఈ సమస్యలు పరిష్కారం కాని ఎడల భవిష్యత్తులో పోరాటాల నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యురాలు కల్లూరు నాగమణి,పట్టణ కమిటీ సభ్యుడు వల్దాసు అంజయ్య,దండు గిరి,పట్టణ నాయకులు మాయ రాణి, ఎండి. రియాజ్, తాళ్లపల్లి హరీష్, ఎండి. జావిద్,బి. నరేష్, తూర్పాటి లింగం,గౌటి మంగా ,లక్ష్మీబాయి, బండారు నవనీత,బొమ్మలత పాల్గొన్నారు.



## రాజీవ్ యువవికాస్ పథకం గడువు పెంచాలి

### బిఆర్ఎస్ పార్టీ మండల యువత ప్రధాన కార్యదర్శి అత్తెల్లి నాగరాజు

జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం మార్చి 29 మెదక్ జిల్లా చిన్నశంకరంపేట కాంగ్రెస్ పార్టీ రాజీవ్ యువవికాస్ పథకానికి అప్లైచేసుకోవడానికి ఈనెల 5వ తారీఖు చివరి రోజు అని ప్రభుత్వం గడువు విధించడం జరిగింది. కానీ మీసేవ కేంద్రాల లో సర్వర్ సమస్య వస్తుంది మండల కేంద్రంలో కూడా సర్వర్ సమస్య వల్ల ఈ పథకానికి అప్లై చేసుకునే ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాల కోసం ఇప్పటికే అభ్యర్థులందరూ ఈ సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు పెట్టుకోవడం జరిగింది కానీ చిన్న శంకరంపేట మండల తహసిల్దార్ కార్యాలయంలో సర్వర్ రాక అభ్యర్థులు అయోమయానికి గురి కావడం జరుగుతుంది. ఉగాది, రంజాన్, ఆదివారం ప్రభుత్వ సెలవులు రావడం జరిగింది కాబట్టి ఈ విషయం లో ప్రభుత్వం పునరాలోచన చేసి అందరికీ లబ్ధిజరిగే విధంగా తక్షణమే స్పందించి గడువు పెంచాలని బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి నాగరాజ్ ప్రభుత్వాన్ని కోరడం జరిగింది అదేవిధంగా ఈనెల 5వ తారీఖు చివరి తేదీ కావడం వల్ల చాలామంది నిరుద్యోగులు ఈ పథకానికి అప్లై చేసుకోలేక పోతారు కాబట్టి ఈ సమయాన్ని పెంచాలని అన్నారు.



## రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు గడువు పెంచాలి

### -బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా.ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చ్.29)జనసముద్రం న్యూస్ భువనగిరి:-తెలంగాణలో నిరుద్యోగ యువత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుల గడువును పొడిగించాలని యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు,ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత డా.ర్యాకల శ్రీనివాస్ శనివారం రోజున ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రాబోయే మూడు రోజులు ప్రభుత్వం సెలవు దినములు కావడంతో కొంతమంది అర్హులైన వారికి సరైన సర్టిఫికెట్స్ కులం,ఆదాయ ధ్రువీకరణ పత్రముల కొరకు అర్జీలు చేసుకొని ఎదురు చూస్తున్నారు.ప్రభుత్వం చొరవ చూపి అప్లికేషన్స్ అందరు చేసుకొనేలా సమయం పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఉగాది నుండి తెల్ల రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణీ

## ఎస్సి సెల్ వెల్దండ మండల అధ్యక్షులు -ముదిగొండ రమేష్

వెల్దండ,మార్చ్,(జనసముద్రం న్యూస్)



దళారుల చెంతకు చేరకుండా పేదవాడి కడుపు నింపుటకు కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమం చేపట్టిందని వెల్దండ మండల ఎస్సి సెల్ మండల అధ్యక్షులు ముదిగొండ రమేష్ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉగాది పర్వదినం సందర్భంగా రాష్ట్ర వ్యప్తంగా సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నారని అన్నారు. రేషన్ బియ్యం దళారుల చెంతకు చేరకుండా నేరుగా పేదవాడు ఆహారం తినడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమం సిద్ధం చేస్తుందని, దొడ్డు బియ్యం పేదవాడు తినలేక దళారులకు అమ్ముకునే పరిస్థితి వచ్చిందని, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు సన్న బియ్యంతో కడుపునిండా తినే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కార్యక్రమం చేపడుతుందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, అదేవిధంగా ఏప్రిల్ నెలలో కొత్త రేషన్ కార్డులు లబ్దిదారులకు అందించుటకు రంగం సిద్ధం చేస్తుందని పత్రికా ప్రకటనలో తెలిపారు.



## జెవైజి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.29)

జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం తుక్కాపూర్ గ్రామానికి చెందిన కోళ్ల క్రాంతి గౌడ్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడడం జరిగింది.విషయం తెలిసిన వెంటనే  తక్షణమే స్పందిస్తూ వైద్య ఖర్చులకోసం జెవైజి ఫౌండేషన్ అధినేత,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు జడల యశీల్ గౌడ్ వారి కుటుంబానికి 10వేలు ఆర్థిక సహయం అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నోముల మహేందర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి నల్లమాస సత్యనారాయణ,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎదునూరి వెంకయ్య,రాచకొండ పాండు,మర్రి మల్లారెడ్డి,యువజన నాయకులు రాసాల లింగస్వామి యాదవ్,రాసాల శరత్,మాకోలు భాను,రాళ్లబండి నరేష్ చారి, తదితరులు పాల్గొన్నారు.



## సంగాయిపల్లి లో సివిల్ రైట్స్ డే

చిన్న శంకరం పేట మండల పరిధి సంగాయిపల్లి లో శనివారం నిర్వహించిన సివిల్ రైట్స్ డే లో ఎమ్మార్వో అబ్దుల్ మన్నన్ పాల్గొని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, వ్యక్తిగతంగా కానీ, కులం పేరుతో గాని ఎవరు దూషించుకోవద్దని, సమాజంలో అందరూ సమానమైన అని తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ , సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ గ్రామస్తులు పాల్గొన్నారు.



## జిల్లా ప్రజలకు ఉగాది పండుగ

## శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.29)జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు జిల్లా ప్రజలకు నూతన సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.తెలుగు వారి పండుగలు ఉగాది పండగతోనే మొదలవుతాయని,విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరి జీవితంలో ఉగాది పచ్చడిలా షడ్రుచులు నిండి ఉండాలని,ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.



## మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ కు

## ముందస్తు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

చొప్పదండి(జనసముద్రం న్యూస్):చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ గారికి చొప్పదండి మండలం మల్లన్న పల్లె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నేతలు శనివారం తెలుగు నూతన విశ్వవాస నామ సంవత్సర శుభాకాంక్షలును ముందస్తుగా తెలియజేసారు. ఇందులో బిఅర్ఎస్ వై నియోజకవర్గ ఉపాధ్యక్షులు భక్తు విజయకుమార్, మండల ప్రధానకార్యదర్శి విద్యార్థి విభాగం దుర్గం గంగదరర్, ఫాక్స్ మాజి డైరెక్టర్ బండారి కొమురయ్య, ఏఎంస్ మాజి డైరెక్టర్ బండారి స్వామి, జాడి చంద్రయ్య, సీనియర్ నాయకుడు బండారి తిరుపతి. తదితరులు పాల్గొన్నారు.

## కురవి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల తక్షణమే ఏర్పాటు చేయాలి

### కురవి మండల తాసిల్దార్ సునీల్ కుమార్ రెడ్డి కి వినతి పత్రం అందజేత.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 29 మహబూబాబాద్ జిల్లా కొరివి మండలంలో ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు %-% విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచి చర్యలు తీసుకోవాలి!పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్, ఎల్.ఎస్.ఓ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ శివ వర్మకురవి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల నేతలు మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్, ఎల్.ఎస్.ఓ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ శివ వర్మ మాట్లాడుతూ, "కురవి మండల పరిధిలో వేలాది గిరిజన విద్యార్థులు ఉన్నా, ఇంటర్మీడియట్ విద్య కోసం ఇప్పటికీ వారు మహబూబాబాద్, ఖమ్మం, వరంగల్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతున్నదని" ఆవేదన వ్యక్తం చేశారు."మండలంలోని ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని వాణిజ్య ప్రయోజనాలకు కాకుండా విద్యా అవసరాల కోసం ఉపయోగించాలి. అదే ప్రదేశంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తే వేలాది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది" అని పేర్కొన్నారు. "గత ప్రభుత్వం ఈ డిమాండ్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. ప్రస్తుత ప్రభుత్వం అయినా విద్యార్థుల ఆకాంక్షలను గౌరవించి తక్షణమే కురవి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి నిధులు కేటాయించాలి" అని డిమాండ్ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం ఎంతో అవసరమని, అలా చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. "ప్రభుత్వ జూనియర్ కళాశాల కోసం మేము నిద్రాహారాలు మానుకుని ఉద్యమిస్తాం. ఇది మా హక్కు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తట్టుకోలేం!" అంటూ విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు వెంకటేష్, రమేష్, ప్రకాష్, విజయ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు. విద్యను వ్యాపారంగా కాక, హక్కుగా చూడాలి. ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.

## రాయరావుపేటలోని అసైన్మెంట్ భూమిలో అక్రమంగా

## మట్టి తీసుకెళుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి - మట్టి తవ్వకాలను ఆపాలి

### -సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.29)జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం రాయరావుపేటలోని సర్వే నెంబర్ 30,31 లలో 24 ఎకరాల అసైన్మెంట్ భూమిలో అక్రమంగా మట్టి తవ్వి తీసుకువెళ్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని,మట్టి తవ్వకాలను ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు జిల్లా మైనింగ్ ఏడీ ఆఫీసులో టెక్నికల్ అసిస్టెంట్ లావణ్యకు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ 40-50 సంవత్సరాల క్రితం ఆరుగురు గొర్ల కాపరులకు ఒక్కొక్కరికి నాలుగు ఎకరాల చొప్పున గొర్లు,మేకలు మేపుకోవడానికి అప్పటి ప్రభుత్వం అసైన్మెంట్ భూమి పట్టాలు ఇస్తే అట్టి భూమిని గొర్లు మేకలతో మేపకుండా మట్టి మాఫియాతో కుమ్మక్కై మట్టిని అమ్ముకుంటున్నారని అన్నారు. ఇప్పటికే చాలాసార్లు సిపిఎం ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదని అన్నారు.మైనింగ్ డిపార్ట్మెంట్ వారు చొరవచేసి అక్రమ మట్టి తవ్వకాలను నిలుపుదల చేసి తవ్వకాలకు పాల్పడుతున్న వారిపై క్రిమినల్ చర్యలు తీసుకునుటకు శాఖా పరంగా చర్యలు చేపట్టాలని అన్నారు.ఇప్పటికైనా రెవెన్యూ,పోలీస్,మైనింగ్ డిపార్ట్మెంట్స్ వారు సమన్వయంతో అక్రమ మట్టి తవ్వకాలను ఆపాలని,మట్టి మాఫియా పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని అన్నారు.లేదంటే సిపిఎం ఆధ్వర్యంలో మట్టి తవ్వకాలను అడ్డుకుంటామని అప్పుడు జరిగే పరిణామాలకు జిల్లా యంత్రాంగమే బాధ్యత వహించాలని అన్నారు.వినతిపత్రం ఇచ్చిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,మోటకొండూరు మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు పాల్గొన్నారు.




## ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### పేద బడుగు బలహీనవర్గాల అభివృద్ధి సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ప్రధాన ఎజెండా

### తెలుగు జాతి ఆత్మగౌరవం కాపాడటమే పార్టీ ప్రధాన ఎజెండా

### -తెలుగుదేశం పార్టీ మేడ్చల్ జిల్లా అడహక్ కమిటీ అధ్యక్షుడు వేముల సంజీవ్ గౌడ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి.29)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్ పరిధి అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ముందుగా పార్టీ జెండాను ఎగురవేసి,వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వేముల సంజీవ గౌడ్,పాటి సురేందర్ రెడ్డి,సామల జగన్మోహన్ రెడ్డి,బిక్షపతి గుప్త,మద్ది రాము గౌడ్,వేణు గోపాలరావు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

### - పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.29)జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ యాదాద్రి భువనగిరి జిల్లా నిర్వహించిన రంజాన్ వేడుకలు 2025 ముస్లింలకు దావత్ -ఎ - ఇఫ్తార్ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,డిప్యూటీ ఎమ్మార్వో భగత్,సీనియర్ అసిస్టెంట్ హరికిషన్ రావు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ఎండి.మోయిన్,ఎండి.దస్తగిరి,ఎండి.అస్గర్ ఆలీ,మిస్బా, ఫరీద్,మిట్టు, మైనుద్దీన్,పిఎసిఎస్ వైస్ గడ్డం బాలకృష్ణ,మాజీ ఎంపిటిసి పంజాల వెంకటేష్ గౌడ్,యువజన కాంగ్రెస్ నాయకులు అసెంబ్లీ ప్రెసిడెంట్ వాసుదేవ రెడ్డి రెడ్డి,సోమశివ,నిఖిల్ రెడ్డి,ఉప్పలంచి శ్రీకాంత్,చాట్ల శేఖర్,దేశం విజయ్ గౌడ్ మరియు మైనార్టీ నాయకులు,మండల కాంగ్రెస్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆనోందత్సవాల నడుమ అల్ఫోర్స్

## జీనియస్ స్కూల్ "ఆనందోస్తావ్" పాఠశాల వార్షికోత్సవ వేడుకలు




జన సముద్రం న్యూస్ (హుజురాబాద్) కరీంనగర్ ప్రతినిధి మట్టేల సంపత్: విద్యార్థులకు నైతిక విలువలతో పాటు విద్య చాలా అవసరమని మరియు విద్య ద్వారా విజయాలను నమోదు చేయడమే కాకుండా జీవితంలో సుస్థిరమైన స్థానాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు హుజురాబాద్ లోని ఒక ప్రైవేటు వేడుక మందిరంలో "ఆనందోత్సవ్" పేరుత ఏర్పాటు చేసినటువంటి అల్ఫోర్స్ జీనియస్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు చదువుల తల్లి సరస్వతి మాత విగ్రహానికి సాంప్రదాయపద్ధంగా పూజా కార్యక్రమాన్ని నిర్వహించి జ్యోతి ప్రజ్వలనతో వేడుకగా ప్రారంభించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని తల్లిదండ్రులను సంతృప్తి పరచాలని వారు చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థలు గత 35 సంవత్సరాలుగా విద్యారంగానికి ఎనలేని సేవలు చేయడమే కాకుండా ఎంతో మంది విద్యార్థులకు అత్యుత్తమ భవిష్యత్తును అందించి విద్యారంగానికి దిక్సూచిగా నిలుస్తున్నాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని తెలుపుతూ విద్యార్థులకు కావలసినటువంటి అన్ని వనరులను కల్పిస్తూ వారిని వివిధ రంగాలలో నిర్వహించేటువంటి వివిధ పోటీ పరీక్షలలో మరియు ప్రతిభ పాటవ పోటీలలో అగ్రగామిగా నిలుపుతున్నామని చెప్పారు. తల్లిదండ్రులు కూడా ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకొని విజయం వైపు అడుగుల వేపించే బాధ్యత నిర్వర్తించి సమాజాభివృద్ధికి చేయూతనివ్వాలని విన్నవించారు. వేడుకలలో భాగంగా విజేతలుగా నిలిచినటువంటి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో %జ%పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు





## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.29) జనసముద్రం న్యూస్ బీబీనగర్:-స్వర్గీయ పద్మశ్రీ నందమూరి తారకరామారావు తన స్వాహస్థలతో తెలుగుదేశం పార్టీని స్థాపించి నేటికీ 43 సంవత్సరాల సందర్భంగా బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో గల ఎన్టీఆర్ విగ్రహనికి పూలమాలలు వేసి,నివాళులు అరిపించి జియాపల్లి,బీబీనగర్, కొండమడుగు, బ్రాహ్మణ పల్లి గ్రామాలలో పార్టీ జెండాలు ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి మన్నె సంజీవరావు,మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి,కార్యదర్శి వీరేషం, ఉపాధ్యక్షులు డి.రామస్వామి,రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్.జంగారెడ్డి,ఎన్టీఆర్ వీర అభిమానులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బాధితులకు బిజెపి మాత్రమే అండా

## మేడ్చల్ నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి వైయస్ఆర్







మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి. 29) జనసముద్రం న్యూస్ బోడుప్పల్ అంజయ్య ఎంక్లెవ్ కాలనీ వాసులు వక్ఫ్ బోర్డు భూములుగా పేర్కొంటూ తమని ఇబ్బందులకు గురిచేస్తున్న అంశాన్ని మల్కాజ్ గిరి ఎంపిఈటెల రాజేందర్ ని కలిసిన సదర్భంగా ఆయన ఈ అంశంపై తాను జిల్లా యంత్రాంగంతో మాట్లాడతానని మీరు జిల్లా యంత్రాంగాన్ని కలవాలని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డికి సూచన చేయడం జరిగింది.అదే విషయమై శనివారం రోజున మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా జాయింట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి ని కాలని కమిటీ సభ్యులతో కలిసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు మేడ్చల్ నియోజకవర్గ కంటేస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో కాంగ్రెస్ నేతృత్వంలోని బుర్రలేని ప్రభుత్వాల పనితీరుకు నేడు దేశంలో కోటాను కోట్ల ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవించాల్సిన దుస్తితి.అంజయ్య ఎంక్లేవ్ కాలనికీ సంబంధించిన సర్వే నెంబర్ 52 సంబంధించిన భూమి వక్ఫ్ ఆస్తిగా పరిగణించే ఆదారం ఒక్కటి లేదు,ఈ యొక్క అంశాన్ని జాయింట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డికి వక్ఫ్ బోర్డు 2017లో జిల్లా వ్యాప్తంగా తమ భూములుగా పేర్కొంటూ కలెక్టర్ కి రాసిన లేఖలో కూడా ఎక్కడా లేని అంశాన్ని ఆయనకు ఆధారాలతో సహా వివరించడం జరిగింది.స్పందించిన ఆయన ఇట్టి అంశంపై తగు న్యాయం జరిగేలా ఉన్నతాధికారులకు నివేదిస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది.కాంగ్రెస్ నేతలు నాలుగు గోడల మధ్యలో కూర్చొని ముస్లిం మైనారిటీ వర్గాల ఊరడింపు కొరకు చేసిన నీతిమాలిన చట్టాలు కోట్ల మందిని మోసం చేస్తే,ఊరుకోం నిలదీస్తాం,ప్రశ్నిస్తాం అని అన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

## - మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ ఎమ్మెల్యే డా మురళి నాయక్







మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 29మహబూబాబాద్ పట్టణ పరిధిలోపార్లమెంటు నియోజకవర్గంమహబూబాబాద్ నియోజకవర్గ పట్టణ కేంద్రంలోని మజీద్ వద్ద ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ ఎమ్మెల్యే డా మురళి నాయక్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నరెడ్డి భరత్ చంద్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ ఒక పవిత్రమైన పండుగ అని,మానవ సేవ చేయాలన్న సందేశాన్ని మానవాళికి అందించే పండుగ అని తెలిపారు. రంజాన్ మాసంలో ఆచరించే ప్రార్థనలు, ఉపవాసం క్రమశిక్షణను ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లింలు తమ పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని అల్లాను కోరారు.మైనారిటీ సంక్షేమం కు రూ. 3,591 కోట్లు బడ్జెట్ ఇచ్చిన ఘనత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారిది అని అన్నారు.ఉగాది మరియు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ముస్లిం సోదరులు వారికి సన్మానించారు...ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# మాచర్ల పట్టణంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన!

**- ప్రజా అవసరలకు పెద్దపీఠవేస్తూ భూ సమీకరణ**

**- అన్యక్రాంతమైన ప్రభుత్వ భూములపై పోస్టుమార్టం**

**- భూ అక్రమణలపై లెక్క తేలుస్తాం**

**- ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి**



జన సముద్రం న్యూస్ మాచర్ల, మార్చి 29. సర్వతోముఖాభివృద్ధి, ప్రజా అవసరాల నిమిత్తం 100 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి అవసరమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. రెవిన్యూ, మున్సిపల్ అధికారులతో శుక్రవారం మాచర్ల పట్టణంలో సుడిగాలి పర్యటన చేసి.., ప్రభుత్వ భూములు, చెరువు, కుంట భూములను ఎమ్మెల్యే పరిశీలించారు. పట్టణంలో దాదాపు 10 చోట్ల ప్రభుత్వ సర్వే నెంబర్ల ఆధారంగా ఉన్న భూములను పరిశీలించారు. అలానే ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూముల లెక్కలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండాది హైవే నుంచి మొదలైన ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన.. హైవే పై నుంచి మేకల మండే, టిడ్కో గృహాలు, పక్కనే ఉన్న ఇండోర్ స్టేడియం, దేవలమ్మ చెరువు, పీడబ్లూడీ కాలనీ వరకు సాగింది. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజా అవసరాలకు పెద్దపీఠ వేస్తూ.. మాచర్ల నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి సాధించే దిశగా అడుగులు పడుతున్నాయని చెప్పారు. మాచర్ల పట్టణ పరిధిలో 100 పడకల ప్రభుత్వాసుపత్రి, కేంద్రీయ విశ్వ విద్యాలయం, క్రీడా స్టేడియం, పార్క్, సమగ్ర ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఒకే ప్రాగణంలో ఉండేలా నిర్మాణాలకు పెద్దఎత్తున భూమి అవరసరం కానున్న నేపథ్యంలో పట్టణంలో ఉన్న ప్రభుత్వ భూములను పరిశీలించడం జరుగుతుందని వివరించారు. అక్రమ కట్టడాలపై హైడ్రా మాదిరిగా కూల్చివేతలు తప్పవు!ప్రభుత్వ,చెరువు,కుంట పోరంబోకు భూములను యథేచ్ఛగా అక్రమించుకుని విలాసవంతంగా కట్టుకున్న భవనాలను హైడ్రా మాదిరిగా కూల్చివేస్తామని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హెచ్చరించారు. వైసీపీ ప్రభుత్వ హయంలో పీడబ్లూడీ స్థలాలను అక్రమించుకుని.., మూడు నుంచి ఆరు సెంట్లలో అక్రమంగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన ప్రతి కట్టడంపై చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి నిర్మాణాలు చేపట్టిన కట్టడాలకు మినహాయించు ఉంటుందని, సెంటు న్నరకు మించి కట్టిన కట్టాడాలను త్వరలో విచారణ చేపట్టి, కూల్చివేస్తామని తేల్చి చెప్పారు. మాచర్ల మున్సిపాలిటీ పరిధిలో పెద్ద ఎత్తున భూ అక్రమణలు జరిగాయని.., వాటిపై సమగ్ర విచారణ జరుగుతోందన్నారు. డ్రోన్ సర్వే నిర్వహించి.., ప్రభుత్వ భూములకు సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. 100 కోట్లతో పట్టణ ప్రజలకు తాగునీరు!మంచికల్లు బుగ్గవాగు రిజర్వాయర్ నుంచి కేంద్రపథకం అమృత పథకం నిధుల ద్వారా దాదాపు రూ.100 కోట్లతో మాచర్ల పట్టణ ప్రజలకు శుద్ధ జలాలను అందించే దిశగా ప్రణాళికలు సిద్దం చేస్తున్నట్లు ఎమ్మెల్యే జూలకంటి వెల్లడించారు. ఏటేటా మాచర్ల పట్టణ ప్రజల తాగునీరు అవసరాలు ఘననీయంగా పెరుగు తుందని.., అందుకు తగినట్లుగా తాగునీటి ఎద్దడిని సమగ్రం గా ఎదుర్కొనేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు. ఈ వేసవికి మున్సిపల్ క్వారీ స్టోరేజ్ వాటర్ పుష్కలంగా ఉందని.., మే నాటికి బుగ్గవాగు నుంచి తాగునీటి పైపు లైన్ పనులను ప్రారంభిస్తామని ఆయన చెప్పారు. మే నెలలో మాచర్లకు సీఎం చంద్రబాబు రాక! కేంద్ర ప్రాయోజిత పథకం జల్ జీవన్ మిషన్ కింద మాచర్లకు రూ. 11 వందల కోట్ల నిధులు మాచర్ల నియోజకవర్గానికి మంజూరు అయ్యాయని.., త్వరలో పనులకు ఏపీ ముఖ్యంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదిగా శంకుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి వివరించారు. గ్రామీణ ప్రాంతంలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఆయన చెప్పారు. మారుమూల గ్రామాలతోపాటు తండాలకు సైతం ప్రతి ఇంటికి తాగునీటి కుళాయిల ద్వారా శుద్ధ జలాలను అందించే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సంకల్పించారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ ఏడాది చివరి నాటికి తాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 2028 నాటికి నియోజకవర్గంలో తాగు,సాగు నీటి ఎద్దడి ఇక ఉండదని భరోసా ఇచ్చారు. ఈ పర్యటనలో ఎమ్మెల్యే జూలకంటి వెంట మాచర్ల మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, మాచర్ల రూరల్ మండలం తహశీల్దార్ కిరణ్ కుమార్, మాచర్ల మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని చాటిన పార్టీ టీడీపీ.

## - ఎమ్మెల్యే జూలకంటి



జన సముద్రం న్యూస్ వెల్దుర్తి , మార్చి 29.తెలుగుజాతి పున: నిర్మాణం, బడుగు బలహీన, అనగారిన వర్గాల సాధికారితే లక్ష్యంగా పుట్టుకొచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. వెల్దుర్తి మండల కేంద్రం, బస్టాండ్ సెంటర్ నందు శనివారం ఘనంగా జరిగిన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., తెలుగుజాతి ఆత్మగౌరవం నినాదంతో ఆనాడు స్వర్గీయ అన్న ఎన్టీఆర్ వేసిన బీజం.. నేడు దేశ రాజకీయ ముఖ చిత్రంలో టీడీపీ తనదైన ముద్ర వేసుకుందని చెప్పారు. ఆ తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పార్టీ ఎంతో పటిష్టమైన పునాదులు వేసుకుందని.., కార్యకర్తలను ప్రజాప్రతినిధిలుగా తీర్చే ఘనత టీడీపీకే దక్కుతుందని వివరించారు. పార్టీలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన అధినేత చంద్రబాబు.., కార్యకర్తల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని గుర్తు చేశారు. యువతను అన్నీ రంగాల్లో నైపుణ్యం దిశగా అడుగులు వేయిస్తూ.., తండ్రి బాటలో తనయుడు అన్నట్లు మంత్రి లోకేష్ అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కృష్ణవేణి లో ఉగాది సంబరాలు.

జనసముద్రం మాచర్ల, మార్చి 29.పట్టణంలోని స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు ఘనంగా ముందస్తు ఉగాది వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు, డైరెక్టర్ డాక్టర్" సదాశివరాజు మాట్లాడుతూ షడ్రుచుల సమ్మేళనం ఉగాది అని, తీపి , చేదు, కలసిందే జీవితం. కష్టం, సుఖం, తెలిసిందే జీవితం.ఆ జీవితంలోఆనందోత్సవాలను పూజించేందుకు, మన సంస్కృతి సాంప్రదాయాలను గుర్తు చేస్తూ వచ్చిన ఈ ఉగాది పండుగ అందరి జీవితాల్లో ఎనలేని ఆనందం, ఐశ్వర్యం తీసుకురావాలని కోరుకుంటూ పాఠశాల విద్యార్థులందరికీ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం పాఠశాల విద్యార్థులకు ఉగాది పచ్చడి అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, యాజమాన్యం వారు, సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రగడవరంగ్రామంలో తెలుగుదేశం పార్టీ

## 43వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.





జన సముద్రం చింతలపూడి ప్రతినిధి మార్చి29

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చింతలపూడి నియోజకవర్గ, సీనియర్ నాయకులు, మాజీ కన్వీనర్, జగ్గవరపు. ముత్తారెడ్డి,హాజరయ్యారు. ముందుగా తెలుగుదేశం జెండా ను ఆవిష్కరించి,ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు అన్న ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల వెనకబడిన వర్గాల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందేలా విశేష కృషి చేశారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అదే బాటలో పేదల బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్నారని, ముఖ్యంగా అమరావతి, పోలవరం నిర్మాణం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమం అనంతరం, తెలుగుదేశం పార్టీకి అత్యుత్తమ సేవలు అందించిన వారిని గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో, ప్రగడవరం, గ్రామ కమిటీ అధ్యక్షులు. తాళ్లూరి.చంద్రశేఖర్ రెడ్డి, ఎక్స్ ఎంపీటీసీ. కనుమత రెడ్డి. రాజశేఖర్ రెడ్డి, చింతలపూడి పట్టణ సీనియర్ నాయకులు చిట్లూరి.ధర్మరాజు, మరియు ప్రగడవరం ఎక్స్ ఎంపీటీసీ. కొనకళ్ళ .వీర్రాజు, జనసేన గ్రామ కమిటీ అధ్యక్షుడు. కోసన.చంద్రబాబు, సుధీర్ రెడ్డి,తెలుగుదేశం గ్రామ కమిటీ, సెక్రెటరీ. బుద్దాల.నాగవర్ధన్, మరియు ఎన్డీఏ కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...





## మండల న్యాయ సేవాకమిటీ

## ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు

జన సముద్రం న్యూస్ మాచర్ల, మార్చి 29.మాచర్ల మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో వెల్దుర్తిలోని కెజిబివి హైస్కూల్లో పోక్సో చట్టంపై చట్టపరమైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామని ప్రిన్సిపల్ సివిల్ జడ్జి శ్రీనివాస కళ్యాణ్ తెలిపారు.ప్రిన్సిపల్ సివిల్ జడ్జి శ్రీనివాస కళ్యాణ్ మాట్లాడుతూ పోక్సో చట్టం, బాల్య వివాహాల రద్దు చట్టం, విద్యా హక్కు గురించి వివరించారు.గవర్నమెంట్ ప్లీడర్ జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ న్యాయ సేవల చట్టం మరియు ఉచిత న్యాయ సహాయం మరియు ఆస్తిలో మహిళల హక్కుల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి శ్రీనివాస కళ్యాణ్, అసిస్టెంట్. గవర్న మెంట్ ప్లీడర్ జి. వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ గంగాభవాని పాల్గొన్నారు.



## చిట్లూరు సర్పంచ్

## రామాంజులును పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి

రామాపురం జనసముద్రం న్యూస్ మార్చ్ 29

రామాపురం మండలం చిట్లూరు సర్పంచ్ రామాంజులును వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు.రామాంజులు ఇటీవల ఓ చిన్న శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి పొందుచున్నారు.శనివారం ఏకిలపల్లె లో రామాంజులు నివాసానికి శ్రీకాంత్ రెడ్డి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులనడిగి తెలుసుకున్నారు. వైఎస్ఆర్ సిపి నాయకులు విశ్వనాథ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సగినాల శివ శంకర్, రాచ రాయుడు, భద్రయ్య, ఓబులేసు,సాంబశివ,రవి ప్రసాద్,యండపల్లె ప్రసాద్, ద్వారక, కృష్ణయ్య, చిన్నప్ప, నాగభూషణం,జెరాచరాయుడు, వెంకటరమణ,రెడ్డి రాములు, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన టీడీపీ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు

**- భావితరాన్ని నిర్మించేది టీడీపీ.., నాశనం చేసేది వైసీపీ**

**- అలజడులు సృష్టిస్తే తాటతీస్తాం**

**- మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లిపై ఎమ్మెల్యే జూలకంటి ధ్వజం**



జన సముద్రం న్యూస్ మాచర్ల మార్చి 29:.మాచర్ల నియోజకవర్గం వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం అంబరాన్ని అంటాయి. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలు మేరకు వాడవాడలా పార్టీ జెండాను ఎగరవేసి.. నాయకులు, కార్యకర్తలు అభిమతాన్ని చాటుకున్నారు. పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు ర్పించారు. పార్టీ పునాదులను పటిష్టం చేయడానికి ఎన్టీఆర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. మాచర్ల పట్టణంలోని ఉన్న 31వ వార్డుల్లో టీడీపీ జెండా రేపరేపలాడింది. పట్టణంలోని 1,2,4,7,6,13,14,17,18,22,23, 31 వార్డుల్లో జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని, అన్న ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసినివాళుర్పించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి, 13వ వార్డులో ఆయన మీడియాతో మాట్లాడారు. తెలుగుజాతి ఆత్మగౌరవాన్నిసువర్ణాక్షరాల తోలిఖించేందుకు ఆ రోజు అన్న ఎన్టీఆర్ వేసిన బీజమే నేడు కోట్లాది మంది గుండెల్లో టీడీపీ చెరగని ముద్ర వేసుకుందని ఉద్ఘాటించారు.కూడు,గుడ్డ,నీడ అన్న నినాదంతో దేశంలోనే తొలసారిగా పక్కా ప్రభుత్వ గృహాలను నిర్మించి పేదలకు అందించిందని గుర్తు చేశారు. 50 రూపాయలకే ఏడాది పాటు ఉచిత విద్యుత్ ను ఇచ్చి..., రైతులనుఆదుకోవడం జరిగిందని వివరించారు.పటేల్,పట్వారీ,కరణం,మునుసుబు వ్యవస్థలను రద్దు చేసి.., బానిస సంకేళ్లను తెంచిన మహోన్నతమైన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. భావి తరాన్ని నిర్మించేది పార్టీ తెలుగుదేశం అయితే.., సర్వనాశనం చేసేది వైసీపీ అని విమర్శించారు. అలజడులు సృష్టిస్తే తాట తీస్తాం కూటమి ప్రభుత్వం హయంలో మాచర్ల నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనిస్తూ ఉంటే మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లికి నిద్రపట్టడంలేదని ఎమ్మెల్యే జూలకంటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓడితే రాజకీయాల నుంచి తప్పుకుంటా అన్న పిన్నెల్లి.., సిగ్గులేకుండా నీచ రాజకీయాలకు తెర తీస్తున్నారని మండిపడ్డారు. ప్రతిదీ రాజకీయం చేసి, అలజడి సృష్టించాలని చూస్తున్నారని.., పద్దతి మార్చుకోకుంటే తాటతీస్తామని పిన్నెల్లిని ఉద్దేశించి చురకలు అంటించారు. ఉన్నది లేనట్లు.., లేనిది ఉన్నట్లు చూపి.., ప్రజలను తప్పుదోవ పట్టించేలా రాజకీయాలకు చేస్తే చూస్తూ ఊరుకోం అని హెచ్చరించారు. 2024 ఎన్నికల్లో ఓడితే.. సన్యాసం తీసుకుంటాను అని చేసిన చేతగాని శపథం నేడు ఏమైందని ప్రశ్నించారు. 15 ఏళ్ల పాటు మాచర్లకు ఎమ్మెల్యేగా ఉండి.., ప్రజలకు గుక్కెడు నీరు అందించలేక దౌర్భాగ్యుడి పిన్నెల్లి అని, అటువంటి చేతగాని దద్దమ్మకు ఆ పార్టీలో జిల్లా అధ్యక్ష పదవీనా? అంటూ ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వ హయంలో అమృత్, జల్ జీవన్ మిషన్ పథకాల ద్వారా రానున్న ఏడాదిలో రూ. 100 కోట్లతో మాచర్ల పట్టణానికి, రూ. 1100 కోట్లతో రూరల్ ఏరియాకు తాగునీరు అందించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఆయన చెప్పారు. అలానే వరికిపూడిశెల మొదట ఫేజ్ నిర్మాణానికి సంబంధించి రూ. 1200 కోట్ల నిధులు మంజురుకానున్నాయని, మాచర్ల నియోజకవర్గ రైతాంగానికి సాగునీటి ఎద్దడి నుంచి పూర్తి విముక్తి కల్పించేందుకు కృషి చేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# మైక్రో ఫైనాన్స్ సంస్థలను నిషేధించాలి..! సిఐటియు డిమాండ్






అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ మార్చ్ 29 జనసముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరులో, జిల్లాలో, ప్రైవేటు ఫైనాన్స్ సూక్ష్మరణాలు సంస్థలు విచ్చలవిడిగా అధిక వడ్డీలు వసూలు చేసి , వేధింపులకు గురి చేస్తున్నారని, వీటిని సూక్ష్మ రుణాల నిషేధ చట్టం, 2014, ప్రకారం, అరికట్టాలని, సిఐటియు జిల్లా అధ్యక్షులు, సిహెచ్ చంద్రశేఖర్ , విలేకరు సమావేశంలో డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల మైక్రో సంస్థలో పుట్టగొడుగుల వెలుస్తున్నాయన్నారు.పేద ప్రజలు అమాయకత్వాన్ని పేదల అవసరాలు దృష్టిలో పెట్టుకొని అధిక వడ్డీతో ప్రైవేట్ సంస్థ ప్రజలను ఇబ్బందులు గురి చేస్తున్నాయన్నారు. డ్వాక్రా గ్రూపుల లాగా పోటీ సంస్థలు పెట్టి , నెల నెల, నూటికి మూడు రూపాయలు, చక్ర వడ్డీ, వేసి వసూలు చేస్తున్నారన్నారు.ప్రైవేట్ సంస్థలు డ్వాక్రా వ్యవస్థ ను నాశనం చేస్తున్నాయన్నారు. డ్వాక్రా సంస్థల మాత్రమే పొదుపు, చేయడం, బ్యాంకులు, తక్కువ వడ్డీలకు, రుణాలు ఇచ్చి, ఆదుకుంటున్నారు. ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలు, ప్రైవేట్ వ్యక్తులు దళితులను, గిరిజలను డబ్బును ఆశ చూపి చేసే దోపిడిని అడ్డుకట్ట వేయాలని కోరారు.ప్రైవేట్ సంస్థల్లో పని చేసే కిందిస్థాయి సిబ్బందికి 16000 జీతం ఇస్తూ బైకు కు 3500 పెట్రోల్ ఇస్తున్నారన్నారు. మనిషి చనిపోయిన డబ్బులు కట్టాల్సిందే, అని పేద ప్రజలు అవమానం భరించలేక ఆత్మహత్యలు చేసుకుంటే డ్వాక్రాలోని కిందిస్థాయి సిబ్బందిని నిందిస్తు వేధిస్తున్నారు . ప్రభుత్వం వివో ఎల్ కు గౌరవ వేతనం ద్వారా 10000 అని చెప్పి 8000 ఇస్తున్నారు అది కూడా ప్రతినెలా ఇవ్వడం లేదన్నారు. నిత్యవసరాలు దృష్టిలో పెట్టుకొని వారి జీతాలు పెంచి మహిళా సాధికారతను పెంపొందించాలన్నారు. ఇకనైనా సూక్ష్మ రుణాల నిషేధ చట్టం 2014 అమలు చేయాలని డిమాండ్ చేశారు. మైక్రో సంస్థలకు, వేధింపులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో, సిఐటియు మండల సహాయ కార్యదర్శి, నగరపాటి ఆనంద్ పాల్గొన్నారు.

# పేద ప్రజల అభ్యున్నతి కొరకు పాటుపడిన పార్టీ టిడిపిపార్టీ.

**టీడీపీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రోషన్**



లింగపాలెం, జనసముద్రం న్యూస్ మార్చి 29 ధర్మాజీగూడెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ హాజరయ్యారు. ముందుగా తెలుగుదేశం జెండా ను ఆవిష్కరించి స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ ఆనాడు అన్న ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల వెనకబడిన వర్గాల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందేలా ఎనలేని కృషి చేశారని ఎమ్మెల్యే అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అదే బాటలో పేదల బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్నారని, ముఖ్యంగా అమరావతి, పోలవరం నిర్మాణం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని అన్నారు.యువతకు అన్నీ రంగాలలో ప్రభుత్వం ప్రోత్సాహాన్ని నిస్తుందని అన్నారు. మహిళలకు కూటమి ప్రభుత్వంలో అన్ని విధాలుగా అభివృద్ధిపరంగా భాగస్వామ్యం కల్పిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. మఠంగూడెం, లింగపాలెం గ్రామాలలో కూడా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు గరిమళ్ల చలపతిరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు పాతూరి శ్రీనివాసరావు, పాలవాగు సాగునీటి సంఘం అధ్యక్షులు మొరంపూడి వరప్రసాద్, రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు కొమ్మరాజు సత్యనారాయణ, నాయకులు నందిగం బాబి, వేంపాటి వర ప్రసాద్, చెరువుగట్టు రామ్మోహన్రావు, గారపాటి నాగబుద్ధ వరప్రసాద్, గజ్జా వెంకటేశ్వరరావు, చెన్ను శ్రీనివాసరావు, తాతిన రాధాకృష్ణ, పిల్లల శ్రీనివాస్, పరసా రాజారావు, మండల మహిళా అధ్యక్షురాలు కొత్తూరి నాగమణి, అసిలేటి అజయ్ తదితర నాయకులు పాల్గొన్నారు

# 43వ తెలుగుదేశం పార్టీ

# ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిపిన తేనేపల్లి చిన్న.

**తెలుగుదేశం వీర అభిమానులు, కార్యకర్తలు, మాజీ సర్పంచ్ ,ఎంపీటీసీ పాల్గొనడం**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ మార్చ్ 29 జన సముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూర్ నియోజకవర్గంలోని ఉల్లగడ్డ పోడు గ్రామపంచాయతీలో 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం అంగరంగ వైభవంగా తేనేటి చిన్న ఆధ్వర్యంలో జరిగినది... గ్రామ ప్రజలు వీధి వీధులు తిరిగి తెలుగుదేశం జెండాలు పట్టుకొని తెలుగుదేశం పార్టీకి జై, ఎన్టీఆర్ కు జై, చంద్రబాబు నాయుడు కు జై, నారా చంద్రబాబునాయుడు కి జై, అంటూ జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం అభిమానులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ సర్పంచి దాసరి రాజు శంకర్ రాజు, తేనేపల్లి చిన్న (ఎస్సీ సెల్ పార్లమెంటు ఉపాధ్యక్షుడు) వంకాయల శివయ్య మాజీ ఎంపీటీసీ, పాల నరసింహులు యాదవ్, తేనేపల్లి రసూల్ (తెలుగుదేశం వీర అభిమాని) ఆవలకుంట కిష్టయ్య , తేనేపల్లి వెంకటరమణ, పెద్దల చిన్నయ్య, పాల్గొనడం జరిగినది..



## పీవిఆర్ న్యూస్ తెలుగు యూట్యూబ్ ఛానల్ ఉగాది స్పెషల్ బుక్ ఆవిష్కరించిన డిపో మేనేజర్

జనసముద్రంన్యూస్, మార్చి 29, మాచర్ల.

మాచర్ల పట్టణం లో ప్రజల మన్ననలు పొందుతున్న పీవిఆర్ న్యూస్ తెలుగు యూట్యూబ్ ఛానల్ వారి ఉగాది స్పెషల్ బుక్ ను మాచర్ల ఆర్టీసీ డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి శనివారం మాచర్ల డిపో లోని తన ఛాంబర్లో ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మరియు పీవిఆర్ యాదవ్ పాల్గొన్నారు.

## తెలుగుజాతి పున:నిర్మాణానికై పుట్టిన పార్టీ టీడీపీ.

**- బడుగు, బలహీన వర్గాల వారి కోసం ఏర్పాటు చేయబడినదే టీడీపీ పార్టీ : ఎమ్మెల్యే జూలకంటి**





జనసముద్రంన్యూస్, మార్చి 29, వెల్దుర్తి .

తెలుగుజాతి పున: నిర్మాణం, బడుగు బలహీన, అనగారిన వర్గాల సాధికారితే లక్ష్యంగా పుట్టుకొచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శనివారం టీడీపీ పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉద్ఘాటించారు. వెల్దుర్తి మండల కేంద్రం, బస్టాండ్ సెంటర్ నందు శనివారం ఘనంగా జరిగిన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., తెలుగుజాతి ఆత్మగౌరవం నినాదంతో ఆనాడు స్వర్గీయ అన్న ఎన్టీఆర్ వేసిన బీజం.. నేడు దేశ రాజకీయ ముఖ చిత్రంలో టీడీపీ తనదైన ముద్ర వేసుకుందని చెప్పారు. ఆ తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పార్టీ ఎంతో పటిష్టమైన పునాదులు వేసుకుందని.., కార్యకర్తలను ప్రజాప్రతినిధిలుగా తీర్చే ఘనత టీడీపీకే దక్కుతుందని వివరించారు. పార్టీలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన అధినేత చంద్రబాబు.. కార్యకర్తల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని గుర్తు చేశారు. యువతను అన్నీ రంగాల్లో నైపుణ్యం దిశగా అడుగులు వేయిస్తూ.. తండ్రి బాటలో తనయుడు అన్నట్లు మంత్రి లోకేష్ అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఘనంగా జరిగిన తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

జనసముద్రంన్యూస్, మార్చి 29, మాచర్ల.

తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం ముఖ్య అతిథిగా మాచర్ల నియోజక వర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తో పాటు మాచర్ల పట్టణ టీడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు కలసి మాచర్ల పట్టణ%శీ% లోని 1, 2, 4, 6, 7, 13, 14, 17, 18, 22, 23, 31, 8 వ వార్డు లలో నాయకులు, కార్యకర్తలతో కలిసి టిడిపి జెండాలను ఎంతో ఘనంగా ఆవిష్కరించారు. అలాగే మాచర్ల పట్టణ%శీ% లో అన్ని వార్డు లలో టిడిపి జెండా దిమ్మెలను నిర్మించి ఈ కార్యక్రమంలో టీడిపి నాయకులు ,కార్యకర్తలు అందరూ కలసి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.




## పొనుకుమాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ 43 వ.ఆవిర్భావ దినోత్సవం

జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మార్చి 29

ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహం దగ్గర కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా సాధికార కమిటీ అధ్యక్షులు కొప్పెర్ల నాగరాజు మాజీ వార్డు నెంబర్ మేనేని దుర్గారావు బూత్ కన్వీనర్ తోట శ్రీనివాసరావు జైవరపు శ్రీను దొడ్డ శివప్రసాద్ గంగుల ఏసుబాబు మగులోజి బ్రహ్మంగారు కానుపోయిన కొండయ్య గంగుల రాంబాబు మరి కొంతమంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# విశ్వా వసు నామ సంవత్సరము ఉగాది శుభాకాంక్షలు



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ మార్చి 29 జనసముద్రం న్యూస్ తొలి ఉగాది. పుడమి ఆకు పచ్చని చీర కట్టుకుని...స్వా గతం సుస్వా గతం తెలుపగా వచ్చింది తొలి ఉగాది..!

ఇంద్రుడు మేఘ మాలికల విల్లులతోతుంపర, తుంపరులుగాచినుకుల బాణాలు విడుస్తూ ...స్వా గతం సుస్వా గతం తెలుపగా వచ్చింది తొలి ఉగాది..! పండిన కొత్త చింత పులుపు వగరు మామిడి ఉరింపులు పలుకగా భిన్నసంస్కృతులకు బహు పునాది వేస్తూ వచ్చింది తొలి ఉగాది..!

సంస్కృతి సంప్రదాయాలను ఒకటిగా చేసి చైత్ర మాసపు ఊసులు చెప్తూ గండు కోయిల తీయని పాటలతో స్వాగతం సుస్వాగతం పలుకగా వచ్చింది తొలి ఉగాది..! పంచభూతాలు దీవించగా... చావిడలో పంచాంగ శ్రవణాలు

స్వా గతం సుస్వా గతం తెలుపగావచ్చింది తొలి ఉగాది..! తెలుగు లోగిళ్లలోన మామిడితోరణాలు, షడ్రురుచులతో ఉగాదిపచ్చడి...స్వా గతం సుస్వా గతం తెలుపగావచ్చింది తొలి ఉగాది..!మీకు మీ కుటుంబ సభ్యులకు విశ్వావసు నామ సంవత్సరఉగాది పండుగ శుభాకాంక్షలు 2025 శ్రీమతి మంజుల పత్తిపాటి (కవయిత్రి).మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డ్కెరెక్టర్

# నామవరం గ్రామంలో నాటు సారాయి సావురాలపై ఎక్సేంజి వారు దాడులు





జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మార్చి29 డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ & ఎక్సైజ్ ఏలూరు, శ్రీలత మేడం, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు కె.వి.యన్.ప్రభు కుమార్ , మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ &ఎక్సైజ్ ఆఫీసర్ (డీపీవు ) , ఏలూరు జిల్లా, ఏ .ఆవులయ్య , వారి ఆదేశాలు ప్రకారము నవోదయం 2.0 కార్యక్రమం లో భాగంగా చింతలపూడి ప్రోహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిదిలో చింతలపూడి మండలం నామవరం గ్రామము లో నాటు సారాయి స్థావరాలు పై, దాడులు నిర్వహించగా బానావతు సామిలీ, అను మహిళ వద్ద నుండి (10) లీటర్లు నాటు సారాయిను మరియు తనకు బెల్లం సరఫరా చేసిన ఇద్దరు వ్యక్తులు నామవరం గ్రామము కు చెందిన గొల్లా సాయి మరియు చింతలపూడి నగర పంచాయతీకు చెందిన వజ్రపు మహేశ్వర రావు వద్ద నుండి మొత్తం (77) కేజీల బెల్లంను స్వాధీన పరచుకొని,వారిముగ్గురు పై కేసు నమోదు చేయడమైనది! ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహా రావు ,అబ్దుల్ ఖలీల్, జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ తెలిపినారు!

# చింతలపూడి మండలంలోని పాత చింతలపూడి గ్రామంలో నియోజకవర్గ శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ ఆదేశాల మేరకులి చింతలపూడి నగర పంచాయతీ ప్రధాన బోడా కార్యదర్శి నాగభూషణం ఆధ్వర్యంలో ఘనంగా టీడిపి 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి

జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మార్చి29 ఐటీడీపి చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్ టీడిపి జెండాను ఎగురవేసి తెలుగు ప్రజలందరికీ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి బోడ నాగభూషణం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు లితెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు 1982 మార్చి 29న పార్టీని ప్రారంభించారని,పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ అందించాలనే ఏకైక ఆశయంతో అన్న ఎన్టీఆర్ పార్టీని స్థాపించారని,ఆయన చేసిన సేవలను కొనియాడారు.

ఐటిడిపి చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడా అనీష్ కుమార్ మాట్లాడుతూ సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ,తెలుగు వారి ఆత్మ గౌరవం కాపాడడానికి అన్న ఎన్టీఆర్ పార్టీని ప్రారంభించారని , తొమ్మిది నెలల్లో విజయదుంధుబి



మోగించి, ప్రభుత్వాన్ని ఏర్పరచిన ధీశాలి ఎన్టీఆర్ అని,లిపేదల కడుపు నింపే 2 రూ. కిలో బియ్యం అందించిఏఒక్క పేదవాడు ఆకలితో అలమటించకూడదనే లక్ష్యంతో పార్టీని ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని అనీష్ అన్నారు.

ఈ కార్యక్రమంలో లిబూత్ కన్వీనర్ ముళ్లగిరి అచ్చయ్య, ఎస్సీ సెల్ టౌన్ కార్యదర్శి సాగర్,భాస్కరరావు,నాగేంద్ర, మహేష్,నాగయ్య,రంగమ్మ,కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# అన్న క్యాంటీన్ తనిఖీని చేసిన జూలకంటి.





జనసముద్రం న్యూస్ మాచర్ల, మార్చి29 మాచర్ల ఆర్ అండ్ బీ బంగ్లా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ను తనిఖీ చేయడం జరిగింది. అన్నార్తులకు ఆహార పదార్థాలు స్వయంగా వడ్డించి.., ఆహార నాణ్యత అడిగి తెలుసుకున్నాను. కూరలు,పెరుగు నాణ్యతను రుచి చూసి పరిశీలించాను. 5 రూపాయలకే అన్నార్తుల ఆకలి తీరుస్తున్న ఎన్డీఏ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపిన మాచర్ల ఎమ్మెల్యే.

# చింతలపూడి పట్టణం లో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్





జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మార్చి 29 ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ హాజరయ్యారు. ముందుగా తెలుగుదేశం జెండా ను ఆవిష్కరించి,ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు అన్న ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల వెనకబడిన వర్గాల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందేలా విశేష కృషి చేశారని ఎమ్మెల్యే అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అదే బాటలో పేదల బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్నారని ముత్తారెడ్డి అన్నారు. పార్టీకి అత్యుత్తమ సేవలు అందించిన వారికీ సన్మానం చేశారు, సీఎంర్ఫ్ చెక్కులు పంపిణి చేశారు,

ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు, మండల, పట్టణ అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# చెరుకూరి. ప్రమోద్ కుమార్ జయంతి సందర్భంగా మహోన్నత అన్నదానం మిత్రుడు ముక్కా .హరికృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో

చిన్న ఓరంపాడు, జనసముద్రం న్యూస్ మార్చి 29 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం చిన్న ఓరంపాడు క్రాస్ రోడ్ చెరుకూరి కాంప్లెక్స్ ఓనర్స్ చెరుకూరి విజయలక్ష్మి చెరుకూరి రమణయ్య నాయుడు దంపతులు వారి కుమారుడు చెరుకూరి ప్రమోద్ కుమార్ జయంతి సందర్భంగా కుటుంబ సమేతంగా జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చేరుకొని అద్భుత అన్నదాన కార్యక్రమం జరిపించారు కార్యక్రమంలో చెరుకూరి ప్రమోద్ కుమార్ అన్న చెరుకూరి వెంకటేశ్వర్లు నాయుడు చెరుకూరి ప్రమోద్ కుమార్ సోదరీమణులు స్వాతి, శ్రావణి, మేనల్లుళ్లు కౌశిక్,




మోక్షిత్, మేనకోడలు చైత్రిక, చెరుకూరి ప్రమోద్ కుమార్ మిత్రులు రెడ్డి సామాజిక వర్గం వారు ముక్కా .హరికృష్ణ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని వారి చేతులు మీదుగా ఎంతోమంది దివ్యాంగులకు వృద్ధులకు బాల బాలికలకు వడ్డించి అందరి ఆకలి తీర్చారు జీవనజ్యోతి ఆనంద నిలయం నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ చెరుకూరి ప్రమోద్ కుమార్ కు ప్రత్యేకమైన జయంతి నివాళులు తెలిపారు వారి కుటుంబ సభ్యులకు చెరుకూరి వారి కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేకమైన కృతజ్ఞతలు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు చెరుకూరి వారి కుటుంబ సభ్యులకు ముక్కోటి దేవతల ఆశీస్సులు జీవితకాల మంతయు చెరుకూరి వారి కుటుంబానికి నిండుగా ఉండాలనిఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు ప్రత్యేకమైన ధన్యవాదాలు ద్వారా తెలిపారు.

# “మెంటల్ హెల్త్ అండ్ కెరీర్ గైడెన్స్” అవగాహనా సదస్సు.

జనసముద్రం న్యూస్ దుర్గి, మార్చి 29 మెంటల్ హెల్త్ అండ్ కెరీర్ గైడెన్స్ కార్యక్రమం పైసైకాల జిస్ట్, కౌన్సిలర్ ప్రేమ్ కుమార్ విద్యార్థినులకు అవగాహనా కల్పించారు. శనివారం మండ లకేంద్రం లో వున్న కస్తూరి బా గాంధీ గురుకుల బాలికల వి ద్యాలయం లో ప్రిన్సిపాల్ ఆకు ల ఆశాజ్యోతి అనుమతితో వి ద్యార్థునులకు ఇచ్చిన సందేశం ఎంతో ప్రేరణ గా నిలిచింది. మానసిక దృఢత్వం అనేది వ్యక్తిగత విజయానికి మూలస్తంభంఅన్నారు.విద్యార్థినులు వినయవిధేయతలు క్రమ శిక్షణ,సర్దుబాటు,వ్యక్తిగత పరి శుభ్రతపై అవగాహన పెంచుకో వడం ద్వారా వారి వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడు తుందన్నా రు.ఆరోగ్యమే మహాభాగ్యం అ న్నట్లు, మంచి ఆరోగ్యాన్ని కాపాడుకుంటేనే అన్ని లక్ష్యాలను చేరుకోవచ్చుఅని సూచించారు





ప్రస్తుతకాలంలో మహిళలు పురుషులతో సమానంగా అ న్ని రంగాలలో రాణిస్తున్నా రు గనుక బాలికలుకూడా చక్కగా చదువుకుని ఉన్నత స్థాయి కి ఎదగాలని,భావి తరాల బంగా రు భవిష్యత్ కు సమాజంలో గొప్పమార్పుకుకారకులవ్వాలని, వ్యక్తిత్వ వికాసానికి కృషి చేయాలని ఆకాంక్షించడం గొ ప్ప ఆలోచన.ఇలాంటి మార్గదర్శక కార్యక్రమాలు మరింతమంది విద్యార్థినులకుఅందేలా అం దరికీ అవగాహన కల్పించడం అవసరం అని కస్తూర్బా స్కూ ల్ ప్రిన్సిపల్ ఆకుల ఆశాజ్యోతి తెలిపారు ఈ కార్యక్రమములో స్కూల్ ఉపాధ్యాయిని లు పాల్గొన్నారు.

# జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ నందు ఎస్సీ ,ఎస్టీ కమిషన్ సమీక్ష సమావేశం





జనసముద్రం న్యూస్ జైపూర్ మార్చి29: తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కమిషన్ సభ్యులు సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ని సందర్శించడం జరిగింది. ఈ సందర్శనలో భాగంగా ఎస్టిపిపి ఇన్చార్జి ఈడి శ్రీ కే. శ్రీనివాసులువారికి పూల మొక్కతో స్వాగతం పలికి, శాలువాతో సన్మానించడం జరిగింది.

అనంతరం ఎస్టిపిపి పరిపాలన భవనంలో గల కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన సమావేశంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ శ్రీ బక్కి వెంకటయ్య గారు రూల్ అఫ్ రిజర్వేషన్ (ఆర్ ఓ ఆర్) , ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల వినియోగం, భూ సమస్యలు, ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు అందించే ప్రయోజనాలు మరియు సంక్షేమ పథకాల వివరాల గురించి మరియు సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల వివరాలు అడిగి తెలుసుకున్నారు

శ్రీ బక్కి వెంకటయ్య గారు మాట్లాడుతూ పవర్మెక్ కంపెనీ లో కూడా చట్ట ప్రకారం తగు నిష్పత్తిలో ఎస్సీ, ఎస్టీ వారికీ ఉద్యోగాలు కల్పించాలని సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించారు. జీవో–59 ప్రకారం పవర్ ప్లాంట్ కాంట్రాక్టులలో ఎస్సీ, ఎస్టీ వారికీ కాంట్రాక్టులు ఇప్పించాలన్నారు. భూ నిర్వాసితులలో ఎస్సీ, ఎస్టీ వారు ఉన్నట్లయితే వారి చదువుకు తగిన ఉపాది కల్పించాలన్నారు. అలాగే స్కిల్ డెవలప్మెంట్ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలన్నారు.

శ్రీ రేణికుంట ప్రవీణ్ గారు మాట్లాడుతూ జైపూర్ లో సింగరేణి ఆద్వర్యంలో గ్రంధాలయాన్ని నిర్మించాలన్నారు.

ఎస్టిపిపి ఇన్చార్జి ఈడి శ్రీ కే. శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ శ్రీ బక్కి వెంకటయ్య సూచనలను, ఆదేశాలను సింగరేణి యాజమాన్యానికి తెలిపి, అవి అమలయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

అనంతరం శ్రీ పంతులా డిజిఎం శ్రీ అంతోటి నాగేశ్వర్ రావు గారు సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఆవరణలో డా, బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహాన్ని నిర్మించాలని విజ్ఞాపన పత్రాన్ని అందిచారు.

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు శ్రీ కుస్రం నీలాదేవి , శ్రీ రాంబాబు నాయక్ , శ్రీ కొంకటి లక్ష్మినారాయణ , జిల్లా శంకర్ గారు, రేణికుంట్ల ప్రవీణ్ హాజరయ్యారు.


ఈ కార్యక్రమంలో ఎస్టిపిపి ఈడి శ్రీ కే. శ్రీనివాసులు , జిఎం శ్రీరాంపూర్ శ్రీ ఎం. శ్రీనివాస్ , చీఫ్ ఆఫ్ (ఓ అండ్ ఎం) శ్రీ జె.ఎన్. సింగ్ , పవర్మెక్ కంపెనీ ప్లాంట్ హెడ్ శ్రీ అఖిల్ కపూర్ , సింగరేణి ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్రీ అంతోటి నాగేశ్వర్ రావు, ఎస్టిపిపి ఎస్సీ లైజనింగ్ ఆఫీసర్ శ్రీ వెంకటయ్య , ఎస్టిపిపి ఎస్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ డి. పంతులా , ఏజిఎం (ఫైనాన్స్) శ్రీ మురళీధర్ , ఏజిఎం(ఈ అండ్ ఎం) శ్రీ మదన్మోహన్ , డీజీఎం(పర్సనల్) అజ్మీరా తుకారాం , డీజీఎం జనగామ శ్రీనివాస్ , డీజీఎం(సివిల్) శ్రీ అజాజుల్లః ఖాన్, ఎస్వో టు ఈడి శ్రీ ప్రభాకర్ రావు, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# నాగార్జున సాగర్ లో పర్యాటక అభివృద్ధికి రూ. 25 కోట్లు మంజూరు

**- బౌద్ధ వారసత్వం, సాంస్కృతిక చిహ్నాలను సుసంపన్నం చేయడం, పర్యాటకానికి నిధులు**

**- స్వదేశ్ దర్శన్ 2.0 పథకం కింద నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన కేంద్ర ప్రభుత్వం**

**- నరసరావుపేట ఎంపీ కృష్ణదేవరాయలు కృషితో ఈ పథకంలో ముందడుగు**



జనసముద్రం న్యూస్ మాచర్ల, మార్చి 29. పల్నాడు లోని మాచర్ల నియోజకవర్గంలో పర్యాటక కేంద్రంగా ఉన్న నాగార్జునసాగర్ లో బౌద్ధ వారసత్వం, సాంస్కృతిక చిహ్నాలను సుసంపన్నం చేస్తూ పర్యాటకాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు గాను కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. కేంద్ర ప్రభుత్వంలోని.. స్వదేశ్ దర్శన్ 2.0 పథకం కింద ‘ఛాలెంజ్ బేస్డ్ డెస్టినేషన్ డెవలప్మెంట్’ అనే ఉప పథకం కింద నాగార్జున సాగర్కు రూ. 25కోట్లు మంజూరు చేస్తూ,అనుమతులను ఇస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఒకవైపు నాగార్జునసాగర్ అందాలతో, బౌద్ధ క్షేత్ర చిహ్నాలతో సాగర్ ప్రాంతం పర్యాటకులకు మంచి అనుభూతిని కలిగిస్తూ ఉంది, ఈ ప్రాంతాన్ని మరింత పర్యాటక విధంగా అభివృద్ధి జరగాలని, నిధులు మంజూరు చేయాలని..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మిషన్ డైరెక్టరేట్ ముందు వివరణాత్మక ప్రదర్శనను అందించింది. ఈ అభ్యర్థన మేరకు కేంద్ర పర్యవేక్షణ కమిటీ (సి స్ ఎం సి) ఈ ప్రాజెక్టును ఆమోదించింది.

**ఈ పథకం కింద జరిగే అభివృద్ధి అంశాలు :**

మంజూరైన నిధులతో నాగార్జున సాగర్ ప్రాంతంలో..బౌద్ధ నేపథ్య ఉద్యానవనాలు,

బౌద్ధ చిహ్నాల కోసం కేంద్రం అభివృద్ధి, రెస్టారెంట్లు, కంపార్ట్మెంట్లతో బయో–టాయిలెట్లు, సీసీ టీవీ, నిఘా వ్యవస్థ అభివృద్ధి, వెబ్సైట్ అభివృద్ధి, ఆన్లైన్ టికెటింగ్ ప్లాట్ఫారమ్, 3D హెూలోగ్రామ్ సిస్టమ్, లైవ్ ఇంటరాక్టివ్ టచ్ పట్టిక, శిక్షణలు, సెన్సిటైజేషన్ వర్క్షాప్లు, గ్రీన్ పార్క్ లు వంటివి అభివృద్ధి చేస్తారు.

ఈపథకాన్ని ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ వారు నిర్వహిస్తారు, సంవత్సరకాలంలోనే ఈ ప్రాజెక్టును పూర్తిచేయాలన్న కాల పరిమితిని నిర్ణయించారు.

పర్యాటక విభాగం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసే ఈ పథకాన్ని బౌద్ధ ఆనవాళ్లకు ప్రతీకగా ఉన్న నాగార్జునసాగర్ ప్రాంతానికి వర్తింప చేయాలని.. నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు.. సంబంధిత అధికారుల ద్వారా ప్రతిపాదనను పంపించారు. నిధులు మంజూరు చేయాలని అభ్యర్థించారు. ఫలితంగా నేడు రూ. 25 కోట్లు మంజూరు అవ్వటం పట్ల శ్రీకృష్ణదేవరాయలు,మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ, అత్యంత త్వరగా అభివృద్ధి జరిగేందుకు కృషి చేస్తామని వివరించారు.

# కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం - నియోజకవర్గ అభివృద్దే నా ధ్యేయంగా పనిచేస్తా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి





దొనకొండ మార్చి 29 జనసముద్రంన్యూస్ : మండలంలోటీడీపీజాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు దర్శి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఎన్ టి ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం తెలుగుదేశం పలు కార్యక్రమాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేసి కేకు కట్ చేసి అనంతరం ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తానని ధైర్యం అందించారు. నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యమని, ఈ 9 నెలల కాలంలోనే గత 5 సంవత్సరాలు లేని అభివృద్ధి చేసి చూపించామని కార్యకర్తలకు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల గుండెచప్పుడు....తెలుగుదేశం పార్టీ: గుడివాడ టిడిపి నాయకులు

జనసముద్రం న్యూస్ మార్చి.29.
గుడివాడ ప్రతినిధి.

గుడివాడ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో.... ఘనంగా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అన్న ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా... సీఎం చంద్రబాబు స్ఫూర్తితో.... ప్రజల మంచి కోసం ఎమ్మెల్యే రాము కష్టపడుతున్నారు

గుడివాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో.... పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఉదయం ఘనంగా జరిగాయి. ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో జరిగిన వేడుకల్లో..ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి నివాళలర్పించిననాయకులు.కార్యాలయ ప్రాంగణం లో పార్టీ జెండాను ఎగరవేశారు.

ఈ సందర్భంగా టిడిపి నాయకులు మీడియాతో మాట్లాడారు.....4 దశాబ్దాలుగా బడుగు, బలహీన వర్గాలకు పార్టీ అండగా నిలిచిందని నాయకులు తెలిపారు. ఓటర్లుగా మిగిలిపోయిన అనేక సామాజిక తరగతులను అధికారానికి చేరువ చేసిన ఘనత....అణగారిన వర్గాలకు అండగా నిలిచింది పసుపు జెండానే అని నాయకులు కొనియాడారు. అన్నా ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా, సీఎం చంద్రబాబు స్ఫూర్తితో నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల మంచి కోసం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అహర్నిశలుశ్రమిస్తున్నారనినాయకులుకొనియాడారు. అనంతరం ఎన్టీఆర్ స్టేడియం వరకు ర్యాలీగా వెళ్లిన పార్టీ నాయకులు.... స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు.




పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో టిడిపి నాయకులు వెనిగండ్ల రామకృష్ణ (నాని), ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు,సీనియాటిడిపి నాయకులు పిన్నమనేని పిన్నమనేని బాబ్జి, డాక్టర్ గోర్జి సత్యనారాయణ, లింగం ప్రసాద్,చేకూరు జగన్ మోహన్ రావు, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు.

గుడివాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరెకపూడి రామశాస్త్రులు, కంచర్ల సుధాకర్, షేక్ జానీ, కొడాలి రామరాజు, మెరుగు మోజెస్, పంద్రాజు సాంబయ్య, పేద్దు వీరభద్రరావు, ముల్లపూడి రమేష్ చౌదరి, పోలాసి ఉమయ్య, అడుసుమిల్లి శ్రీనివాస్, నేరుసు బోసు, అరిపిరాల రవి,గడ్డంప్రకాష్, దాసు శ్యాం కుమార్, కుంచనపల్లి సుబ్రహ్మణ్యం, కోడూరి ప్రభు, చాగంటిపాటి దేవేంద్రుడు, యార్లగడ్డ సుధారాణి, తూము పద్మజ,ఎన్టీఆర్ కాలనీ ద్వారక, పొట్లూరి కృష్ణారావు, బొంబాయి శ్రీను, సింగవరపు ప్రభాకర్,బొడ్డు శివశ్రీ,వసంతవాడదుర్గారావు, వీర్ల వెంకటేశ్వరరావు, మెరుగు మాల బ్రహ్మయ్య, పట్టపు చిన్నా, లింగం చిట్టిబాబు, షేక్ సర్కార్, సయ్యద్ మున్వర్, శౌంటి రామకృష్ణ, షేక్ ఇబ్రహీం,కొల్లి రమ్య,పొట్లూరి రమాదేవి, మాదాల సునీత, జయశ్రీ, గొర్ల శ్రీలక్ష్మి, మేరీ సంతోషం, లలిత, ప్రశాంతి,వడ్డాది నాగరాజు, మిక్కిలినేని రమేష్, భవాని, సమ్మెట బ్రహ్మాజీ, దారపురెడ్డి మనీశ్వరరావు,36వవార్డు రాఘవేంద్ర, రెడ్డి షణ్ముఖ, పైడిముక్కల వంశీ,తెలుగు మహిళలు, తెలుగు యువత, పార్టీ అనుబంధం భాగాల నాయకులు.పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# లక్కిరెడ్డిపల్లి టిడిపి కార్యాలయంలో 43వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం మదన్ మోహన్ ఆధ్వర్యంలో భారీగా తరలివచ్చిన నాయకులు కార్యకర్తలు




లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మార్చి.29. మండల కేంద్రంలో హెచ్ పి పెట్రోల్ బంక్ ఎదురుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 43వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం ఘనంగా మండల నాయకుడు యనమల మదన్మోహన్ ఆధ్వర్యంలో జరిగినది

ఈ కార్యక్రమంలో మదన్ మోహన్ మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని నినందించిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని, తెలుగువారి ఆత్మగౌరవ నినాదంతో తెలుగువారి గొంతుక, నటసార్వభౌమ స్వర్గీయ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీ 1982 మార్చి 29 స్థాపించి తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి తీసుకొచ్చిన మన దేశంలోనే ఏకైక నాయకుడు అని కొనియాడారు ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చాడని, కిలో రెండు రూపాయలు బియ్యం, పేద ప్రజలకు ఉపయోగకరమైనటువంటి ఎన్నో పథకాలు తీసుకొచ్చిన ఘనత ఆయనదని తెలిపారు అదేవిధంగా ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ విధానాలను అవలంబిస్తూ తెలుగుదేశంపార్టీ ఉన్నతిని నలు దిశల వ్యాపింప చేస్తున్నాడని తెలియజేశాడు

తర్వాత పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరితో కలిసి జండా వందనం లో పాల్గొని, ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళి అర్పించి అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి జోహార్ ఎన్టీఆర్, జోహార్ ఎన్టీఆర్ జై చంద్రబాబు జై లోకేష్ అంటూ ర్యాలీలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మదన్ మోహన్ తో పాటు మాజీ ఏఐసీసీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, మైనార్టీ నాయకులు ఆరిఫ్, రాజంపేట పార్లమెంట్ డాక్టర్ సెల్ కార్యదర్శి షఫీ నాయక్, తెలుగు యువత ఛాంపియన్ ఆంజనేయులు, జయరాం భాస్కర్ రెడ్డి, మోడల్ స్కూల్ చైర్మన్ యనమల విశ్వనాథ్,చింతకుంటపల్లిబాబు,కావలిఆంజనేయులు , గురు స్వామి వెంకటేశ్వర్లు , వీరాంజనేయులు, ఆదిమూలం రెడ్డి శేఖర్,తెలుగు యువత అధ్యక్షుడు పిరయ్య, మల్లీ, సుంకర వెంకటరమణ, గురుస్వామిరమణ,కట్టమీదఆంజనేయులు, ధనకుమార్,వట్టికాల్లవెంకటరమణ,పార్టీ నాయకులు కార్యకర్తలు,, తదితరులు పాల్గొన్నారు

# పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతి కి కారణమైన వారిని అరెస్ట్ చేయాలంటూ క్రైస్తవ సంఘాలు శాంతి యుత ర్యాలీ నిర్వహించారు

దొనకొండ మార్చి 29 జనసముద్రం న్యూస్ : మండలంలో స్థానిక చర్చిలు ఆయా సంఘాల వారు కలిసి పాస్టర్ ప్రవీణ్ కుమార్ హత్యపై దొనకొండ మండల పాస్టర్ ఫెలోషిప్ మరియు స్థానిక సంఘ కాపరులు సంఘ పెద్దలు కలిసి శాంతియుతంగా గ్రామంలో ఏబీఎన్ చర్చ్ బస్టాండు మొదలుకొని లూథరన్ చర్చి మరియు బ్రహ్మారావుపేట, బేతేల్ పురం మీదుగా శాంతి ఇత ర్యాలీ నిర్వహిస్తూ అనంతరం బెరాకా ప్రార్థన మందిరం మీదుగా సిఎస్ఐ చర్చి దగ్గర సంఘ కాపరులతో సంఘ పాస్టర్లతో కొద్దిసేపు ముచ్చటించుకోవడం జరిగింది ఇందులో భాగంగా కాపర్లు మాట్లాడుతూ వాక్స సంతృపక్కు మత స్వతంత్ర హక్కు ప్రతి ఒక్కరికి రాజ్యాంగం కల్పించిన హక్కును అని ఈ విధంగా ప్రవీణ్ కుమార్ నీ హత్య చేయటం భావ్యం కాదంటూ చాలా బాధాకరమని పోస్టుమార్టం రిపోర్ట్ వెంటనే తెలియజేయాలని ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




ఈ కార్యక్రమంలో ఏబీఎన్ చర్చ్, లూథరన్ చర్చ్, సిఎస్ఐ చర్చ్, బెరకమందిర్, కల్వరి మందిరం, హొసన్నా మందిర్ సంఘ కాపరులు సంఘ పెద్దల సమక్షంలో ఈ ర్యాలీ నిర్వహించడం జరిగింది

# టిడిపి 43 వ ఆవిర్భా వేడుకలు

జనసముద్రం న్యూస్ మార్చి 29
దొనకొండ ప్రతినిధి

దొనకొండ మండలంలోని గంగదేవిపల్లి గ్రామంలో టిడిపి 43వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించి టిడిపిజెండాను టిడిపి నాయకులు ఎగరవేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బి. అక్కయ్య బి. ఏడుకొండలు. బి. పోలయ్య కర్నాటి కోటేశ్వర్ రెడ్డి. బత్తుల వెంకట్ రాములు. తిప్పరయ్య. గుమ్మ నాగరాజు. రావులపల్లి నాగరాజు. కర్నాటి రాజారెడ్డి. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



# అర్హులైన ప్రతి ఒక్కరికి రుణాలు అందిస్తాం.:-ఎంపీడీఓ కె. వాణి



లింగపాలెం, జనసముద్రం న్యూస్ మార్చి 29 లింగపాలెం మండలంలో వివిధ బీసీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి రుణాలు అందించేందుకు వీలుగా దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు ఎంపీడీవో కె. వాణి పలువురుబ్యాంకర్లతోకలిసి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ

అర్హులైన ప్రతి ఒక్కరికి రుణాలు అందిస్తామని వాటి ద్వారా వారు స్వయం ఉపాధి పొందేందుకు బ్యాంకర్లతో కలిసి సబ్సిడీపై రుణాలు అందిస్తామని అన్నారు.

కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు

# సకల శుభాలుకు నాంది ఉగాది



**-ఏడు రుతువులు ఏడు రుచుల కలయికే ఉగాది**

**- మండల ప్రజలకు తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన యనమల మదనమోహన్**

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మార్చి 29

అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం తెలుగువారి మొదటి పండుగ ఉగాది,సకల శుభాలకు నాంది ఉగాది ఏడు రుతువులు ఏడు రుతుల కలయిక ఉగాది అని లక్కిరెడ్డిపల్లి మండల ప్రజలకు తెలుగుదేశం నాయకులకు కార్యకర్తలకు, అభిమానులకు తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు మండల యువ నాయకుడు యనమల మదన మోహన్ తెలిపారు.

చరిత్ర ప్రకారం బ్రహ్మదేవుడు సృష్టిని ప్రారంభించినదీ, శాలివాహనశకం ప్రారంభమైనదీ, శ్రీ మహావిష్ణువు మత్స్యావతారాన్ని ధరించినదీ, శ్రీరామచంద్రుడికి పట్టాభిషేకం జరిగినదీ, ధర్మరాజు కిరీట ధారణ చేసినదీ ఉగాదిరోజుననేననిపురాణాలు చెప్పుచున్నాయన్నారు.

తీపి, చేదు, వగరు, పులుపు, కలిపితే ఉగాది పచ్చడి అలాగే జీవితం.. కష్టం, బాధ సుఖం, ఉంటేనే నిజమైన జీవితమని,ఆజీవితంలోఆనందోత్సాహాలనిపూయించేందుకు వచ్చేదే ఉగాది అని అన్నారు.జీవితం అంటే సకల అనుభూతులమిశ్రమమని,స్థిత ప్రజ్ఞత అలవరచుకోవడమే వివేకి లక్షణమని, అదే ఉగాది సందేశమన్నారు. తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిభింబించేలా , సంతోషాలతో పండుగ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. శ్రీ విశ్వాస వసు నామ సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురా రోగ్యాలతో, సిరి సంపదలతో, విజయాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు

రామాపురం జనసముద్రం న్యూస్ మార్చి 29 కడపరాయచోటి ప్రధాన రహదారిలో నీలకంఠరావుపేట చెక్పోస్ట్ సమీపంలో ఇద్దరు వ్యక్తులు కు తీవ్ర గాయాలయ్యాయి వివరాల్లోకెళ్తే గాలివీడు మండలం నూజివీడుకు చెందిన ఇరగంరెడ్డి కడప నుంచి ద్విచక్ర వాహనంలో బంధువుల అమ్మాయితో వస్తుండగా నీలకంఠరావుపేట చెక్ పోస్ట్ వద్ద భారీ భారీ కేట్లు ఉండటం వలన ముందు వస్తున్న ఆర్టీసీ బస్సు నెమ్మదిగా వెళ్లడంతో అది గమనించని అతను బస్సును ఢీకొనడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి రామాపురం ఎస్ఐ వెంకట సుధాకర్ రెడ్డి విషయం తెలుసుకుని హుటాహుటిన తన సిబ్బందితో పరిశీలించి గాయపడిన




ఇద్దరినీ 108 లో కడప రించి తరలించి కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నామని రామాపురం ఎస్ఐ వెంకటసుధాకర్ రెడ్డి తెలిపాడు

# పర్వతాచారి పార్థివ దేహానికి నివాళులర్పించిన కామ్రేడ్లు



జనసముద్రం న్యూస్ మార్చి 29: డిండి :

నల్లగొండ జిల్లా డిండి మండలం రహమంతపూర్ గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు, మాజీవార్డు మెంబర్ ఇడికుడ పర్వతాచారి అనారోగ్యంతో మరణించడం జరిగింది.

ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నాయకులు శనివారం కామ్రేడ్ పర్వతాచారి పార్దివదేహం పై భారత్ కమ్యూనిస్టు పార్టీ జెండాను కప్పి జోహార్లతో నివాళు లు అర్పించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ పర్వతాచారి పార్టీ కార్యకలాపాల్లో చాలా చురుకుగా పాల్గొనివారని,సీనియర్ కామ్రేడ్ ను కోల్పోయామని నాయకులు బాధపడ్డారు.

అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు.

పర్వతాచారి కుటుంబానికి సిపిఐ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నల్లగొండ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ,రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జిల్లా అధ్యక్షులు ఎండీ మైనోద్దీన్,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తూమ్ బుచ్చిరెడ్డి,సిపిఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి,మండల సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు,సోమిరెడ్డి శ్రీనయ్య,ఎలిమినేటి హుసేన్,శ్రీను,సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి సోమిడి శివ,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి క్షేత్రంలో ఉగాది వేడుకలు

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి మార్చి 29 ద్వారకాతిరుమల నూతన సంవత్సర ది పర్వదినానికి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రతి ఏడాది ఉగాది మండపానికివచ్చే భక్తులకు దర్శనమిస్తారు హిందూ సాంప్రదాయ ప్రకారం ప్రతి సంవత్సరం స్వామి వారిని శ్రీవారు ఆలయం నుంచి శేష వాహనంపై ఊరేగింపుగా మండపం వద్దకు చేరుకుంటారు, అనంతరం అర్చకులు పండితులు పంచాంగం శ్రవణ మ జరుపుతారు భక్తులకి నచ్చిన విధముగా ఆలయం ఇంజనీరింగ్ విభాగం వారు విద్యుత్తు దీపాలతో అలంకరించారు భక్తులు మనసు దోచుకుంటున్నా ఆలయం అధికారులు రేపు సాయంత్రం



6:00 నుండి స్వామివారి భక్తులకు దర్శనమిస్తారు అని తెలిపారు